


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 పేజీలు 13


## గ్రేటర్‌లో నిమజ్జనానికి
# సర్వం సన్నద్ధం

● 303 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో సజావుగా ఊరేగింపు జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేసాం ● 3 షిఫ్ట్‌లలో స్వచ్ఛత కార్యక్రమాలు ... విధుల్లో 14,486 మంది శానిటేషన్ సిబ్బంది ● రోడ్డు సేఫ్టీ డ్రైవ్‌లో భాగంగా 90 శాతంకు పైగా గుంతలను ఇప్పటికే పూడ్చాం. ఊరేగింపు మార్గాలలో రోడ్డు మరమ్మతులు చేపట్టాం ● నెక్లెస్ రోడ్డు మార్గంలో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా కమిషనర్ ● ఊరేగింపు జరిగే మార్గాలలో ఏర్పాటు చేసిన గార్బేజి పాయింట్‌లలోనే చెత్తను వేయాలి ● సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాలి ● నిర్వాహకులకు , ప్రజలకు కమిషనర్ ఆర్‌వి కర్ణన్ పిలుపు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా,ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ నెక్లెస్ రోడ్డు మార్గంలో పీపుల్స్ ప్లాజా, సన్ రైజింగ్ పాయింట్, లేక్ వ్యూ పార్క్ బతుకమ్మ కుంట, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్ లలో నిమజ్జన ఏర్పాట్లను అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బ్యారికేడింగ్, లైటింగ్, క్రేన్ ల ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ నిమజ్జన ఏర్పాట్లను వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. నిమజ్జనం సాఫీగా చేసేందుకు మౌలిక సదుపాయాలతో పాటు నిధులను జీహెచ్‌ఎంసీ కేటాయించిందని చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్‌లో మిగతా 2లో

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు



కొంపల్లి మేజర్ న్యూస్ : కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిదండగా అనుకున్న వ్యవసాయాన్ని పండు గగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అని అన్నారు. అవినీతి రంగు పులుముతూ పీసీ ఘోష్ నివేదికపై సి.బి.ఐ కు కేసును అప్పజెప్పడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మిగతా 2లో

### టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది...
# పనులు త్వరలో ప్రారంభమవుతాయి
### మంత్రి వివేక్ వెంకట్ స్వామి




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మనకి మంచి టైం వచ్చింది.. 20 కోట్ల రూపాయల నిధులతో మనము ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యలు త్వరలో దూరం కానున్నాయని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి డివిజన్ ప్రజలకు స్పష్టం చేశారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్, కార్మికనగర్, హెచ్‌ఎఫ్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్ తదితర బస్తీలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలకు పరిష్కారం చర్యలో భాగంగా నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, పార్లమెంట్ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి పనులుకు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కార్మికనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా నిరుద్యోగులకు ఆసరగా నిలుస్తు నేటికి ప్రభుత్వ సంస్థల్లో అలాగే ప్రైవేట్ సెక్టారలో యవతకు ఉన్న అర్హత మేరకు అవకాషం కల్పిస్తున్నాము అలాగే అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు, 12 వెయిల కోట్లు వెచ్చించి సన్న బియ్యం పంపిణి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఇక్కడ చేపడుతున్న పనులకు టెండర్లు ప్రక్రియ సైతం పూర్తి అయింది. త్వరలో పనులు ప్రారంభమవుతాయని భరోసా ఇచ్చారు. మిగులు నిధులు ఉన్న రాష్ట్రాన్ని తమ కుటుంబ స్వలాభం కోసం లక్షల కోట్లు అవినీతి చేసిన బీఆర్ఎస్ పార్టీని నమ్ముతార, అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తు మిగతా 2లో

# చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్

● రైల్వే స్టేషన్‌లు, నిర్మానుష్య ప్రదేశాలే లక్ష్యం ● ఇప్పటివరకు ఆరుగురు చిన్నారులను కిడ్నాప్ చేసిన గ్యాంగ్ ● వివరాలు విల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్




చందానగర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో చిన్న పిల్లలను కిడ్నాప్ చేసే ముఠాను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్, సైబరాబాద్, సంగారెడ్డి జిల్లాలలో ఐదు సంవత్సరాల లోపు గల పిల్లలను కిడ్నాప్ చేసి పిల్లలు లేని తల్లిదండ్రులకు విక్రయిస్తూ..పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నట్లు గుర్తించారు. గత కొన్ని సంవత్స రాలుగా నిర్మానుష్య ప్రాంతంలో ఒంటరిగా ఆడుకుంటున్న చిన్నారి పిల్లలను టార్గెట్‌గా చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా వారిని కిడ్నాప్ చేసి ఇతరులకు విక్రయిస్తున్నారు. లింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓ దంపతులు తమ నాలుగు సంవత్సరాల కుమారుడు అఖిల్ గత నెల ఆగస్టు 28వ తేదీన లింగంపల్లి లోని పోచమ్మ ఆలయం సమీపంలోని తమ గుడిసె నుండి హాస్పిటల్ కి వెళ్తుండగా అదృశ్యమయ్యాడని.... చుట్టుపక్కల ప్రాంతాలు వెతికినా అతని గురించి ఎటువంటి సమాచారం తెలియలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడి కోసం దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి... మిగతా 2లో

## బిఎంఆర్ రెసిడెన్సి లడ్డు వేలం పాటలో లక్ష 16 వేలకు దక్కించుకున్న మురహరి రావు దంపతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి లడ్డు వేలం పాట కార్యక్రమం ఆదివారం జరిగింది. పోటాపోటీగా జరిగిన లడ్డు వేలంపాటలో పేరం మురహరి రావు దంపతులు రూ. 101116/-- వినాయకుడి లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ రెసిడెన్సి సభ్యులు, మురహరి రావు దంపతులను ఘనంగా సన్మానించి, లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ , మహేందర్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, శ్రీధర్, వాసు, హరి, శ్రీహరి, గోపికృష్ణారెడ్డి, విజయ్, చైతన్య రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్సాస్ టెక్ యూనివర్సిటీలో ఆంజనేయులు కుమారుడు భరత్‌కు గ్రాడ్యుయేషన్ పట్టా

### అమెరికా నుండి తిరిగి వచ్చిన ఆంజనేయులును సన్మానించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కి చెందిన దాసరి ఆంజనేయులు కుమారుడు భరత్ అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన సందర్భంగా ఆంజనేయులు ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ సన్మార్గంలో నడుచుకొనుటకు మార్గ నిర్దేశం చేయాల్సినది తల్లిదండ్రుల బాధ్యత అయితే, గురువులు ఉన్నతమైన విద్యాబోధన చేస్తూ రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే విధంగా విద్యారంగంలో, క్రీడారంగంలో గాని అన్ని రంగాల్లో గాని మార్గ నిర్దేశం చేసి ఉన్నత శిఖరాలలో నిలబెడతారని తెలిపారు.ఆంజనేయులు కుమారుడు భరత్ కుమార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నుండి విద్య ను ప్రారంభించి విద్యను అభ్యసించి కేంద్రీయ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అమెరికాలో ప్రతిష్టాత్మకమైన టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా పొందడం చాలా గర్వంగా ఉందని కార్పొరేటర్ రాగం అన్నారు. ప్రతిష్టా త్మకం... టెక్సాస్ టెక్ యూనివర్సిటీ అమెరికా! పుత్రోత్సవంతో ఆనందపరవశం చెందామని ఆంజనేయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కుమారుడు దాసరి భరత్ కుమార్ అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నారు. యూనివర్సిటీ లో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషదాయకం గా ఉందని ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంతో గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అంటూ సంతోషించారు. పట్టుదల, అంకితభావం, కష్టపడే తత్వం, ఉంటే చాలు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు ని నిరూపించారు.యూఎస్ఏ లో చదివి పట్టభద్రుడుగా అవ్వడంతోపాటు డిస్టిక్షన్ లో ఉత్తీర్ణత సాధించడం మాకు ఎంతో గర్వ కారణమయ్యారు. భరత్ కుమార్ నీకు అభినందనములు. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.శేరిలింగంపల్లి నుండి అమెరికా టెక్సాస్ టెక్ యూనివర్సిటీ దాకా సాగిన భరత్ కుమార్ విజయ ప్రస్థానం తెలిసిన యూనివర్సిటీ ఫ్యాకల్టీ, విద్యార్థులు చేసిన హర్షధ్వానాలతో ఆడిటోరియం మార్మోగింది.తనకు మార్గ నిర్దేశం చేసి సన్మార్గంలో నడిపిన అమ్మానాన్నలకు, నన్ను ప్రొఫెసర్ పల్లే రామారావు సార్ లాగా అవ్వాలని దైవ సమానులైన డాక్టర్ రేఖ పల్లె రామారావు మేడం ఆశీర్వదిస్తూ ఆశీస్సులు అందించినందుకు, ప్రొఫెసర్ కల్లూరి సుబ్బారావు సార్ లాగా అవ్వాలని దైవ సమానులైన డాక్టర్ కల్లూరి కామేశ్వరి దేవి మేడం ఆశీస్సులు అందించినందుకు, ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రతి ఒక్క తన ఉపాధ్యాయులకు పాదాభివందనములు ధన్యవాదాలు అని భరత్ కుమార్ తెలిపాడని తండ్రి ఆంజనేయులు అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో నిమజ్జనానికి సర్వం సన్నద్ధం

**మొదటి పేజి తరువాయి :**9 బోట్లను, డి ఆర్ ఎఫ్ టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామన్నారు. 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను డిస్ప్లాయ్ చేశామన్నారు.వేడుకల్లో స్వచ్ఛతకు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. వినాయక చవితి ప్రారంభం నుంచి ఇప్పటివరకు 125 జీసీబీ లు, 102 మినీ టిప్పర్ లు ఉపయోగించి 3000 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరించి డంప్ యార్డుకు తరలించామని చెప్పారు. గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 39 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలతో పాటు ఊరేగింపు జరిగే మార్గంలో మొత్తం 56,187 టెంపరరీ లైటింగ్ ను ఏర్పాటు చేశామన్నారు. మూడు షిఫ్టులలో పని చేసేలా అంబులెన్స్ లతో సహా 7 మెడికల్ క్యాంపులను సిద్దంగా ఉంచామన్నారు.రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఇప్పటివరకు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 90 శాతం కు పైగా గుంతలను పూడ్చివేశామన్నారు..వర్షాలతో దెబ్బతిన్న మిగతా గుంతలను ఇంజనీరింగ్ విభాగం పూడ్చుతుందన్నారు. **సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాలి: కమిషనర్..** గణేష్ నిమజ్జనం సజావుగా , సాఫీగా జరిగేలా చూస్తున్నామని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాల్సిందిగా కమిషనర్ నిర్వాహకులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే మార్గాలలో నిర్దేశించిన గార్బేజి పాయింట్లు లోనే చెత్తను వేయాలని ప్రజలను, భక్తులను కమిషనర్ కోరారు.

## బీకేగూడలో అన్నప్రసాద వితరణ



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజన్ లోని బీకేగూడలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు.అందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డి,అమీర్ పేట మాజీ కార్పొరేటర్ శేషు కుమారి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కట్ట సుదర్శన్ రావు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.స్థానికులు,కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నారాయణరాజు,గోవింద్ రాజు,నూకతోటి రవి,చైతన్య,ఆకుల మహేష్,ఆకుల రాజు, పురుషోత్తం,సురేష్ గౌడ్,గౌలికర్ ప్రదీప్,కట్ట బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు

**మొదటి పేజి తరువాయి :**సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడు బారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అని అన్నారు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏళ్లకేళ్ళుగా పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి. కాళేశ్వరంపై నివేదిక ఇచ్చిన పీసి ఘోష్ కమీషన్ అది పీసీ ఘోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ పార్టీ కమిషన్ మాత్రమేనన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ – బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్



**మొదటి పేజి తరువాయి :** దీంతో పోలీసులు వెంటనే ఈ కేసులో ప్రధాన నిందితుడి తో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి ఐదు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.సంగారెడ్డి జిల్లాకు చెందిన చిలుకూరి రాజు ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్నాడు, సంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ ఆసిఫ్ కూరగాయలు విక్రయిస్తూ ఉంటాడు. మెదక్ జిల్లాకు చెందిన శ్రీమతి రిజ్వానా, మూసాపేట్ కి చెందిన నరసింహారెడ్డి, సంగారెడ్డికి చెందిన బాలరాజు వీరందరూ ఒక ముఠాగా ఏర్పడి... పిల్లలను కిడ్నాప్ చేసి... ఇతరులకు విక్రయించే దందాకు తెర లేపారు... వీరందరూ రైల్వే స్టేషన్ మరియు ఏకాంత ప్రదేశాల్లో ఐదు సంవత్సరాల లోపు గల పిల్లల ను గుర్తిస్తారు. కొన్ని రోజులుగా వారిపై నిఘా పెడతారు. అదును చూసి ఒంట రిగా ఉన్న చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి తల్లిదండ్రులు లేని పిల్లలకు విక్రయిస్తూ వారి వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా మీరందరూ పిల్లలు కిడ్నాప్ చేస్తూ ఉంటారు. వీరి వద్ద నుండి అమ్ములు, లాస్య, ఆది వీక్, ప్రియా, అరుణ్, అఖిల్ అనే ఆరుగురు పిల్లల్ని పోలీసులు రక్షించారు. కానీ అమ్ములు, లాస్య అనే ఇద్దరు అమ్మాయిల తల్లిదం డ్రు లను గుర్తించలేకపోయారు... మిగిలిన నలుగురు పిల్లలను వారి వారి తల్లిదండ్రు లకు అప్పగించారు... చందానగర్ పోలీసులు నలుగురు నిందితుల ను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

### టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది...

## పనులు త్వరలో ప్రారంభమవుతాయి

**మొదటి పేజి తరువాయి :**

ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటార అని ప్రజలను ప్రశ్నించారు. రానున్న ఉప ఎన్నికలో కాంగ్రేస్ పార్టీ గెలుపుకు మీరందరు కృషి చేయాలని సూచిస్తు అర్హులైన ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడానికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మేయర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బస్తీలలో ఎప్పుడు లేనంతగా అభివృద్ధి పనులు చేపడుతున్నాము. 40 కోట్ల పనులకు కార్యచరణ రూపొందించడం జరిగింది. ఇందులో భాగంగా నేడు 4.60 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచం లాంటి అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. మీమీ సమస్యలు తెలసుకోవడానికి త్వరలో డివిజన్‌లో పర్యటిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మెన్లు మాల్ రెడ్డి రామ్‌రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, జీహెచ్ఎంసి శాఖ జోనల్ కమీషనర్ హేమంత్, కంట్టెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థులు నవీన్ యాదవ్, మహమ్మద్ అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్తాల పద్మ జలందర్ గౌడ్‌కు సేవ భూషణ్ జాతీయస్థాయి పురస్కారం-2025






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన మహాకవి శ్రీ దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అవార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తాల పద్మ జలంధర్ గౌడ్ కు సేవా భూషణ్ జాతీయ స్థాయి ఆవార్డును లయన్ డా. జి మహేంద్ర కుమర్, డిస్ట్రిక్ట్ గవర్నర్, 320-ఎ, లయన్ డా. ఇ.యస్. సూర్యనారాయణ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. అనంతరం సేవా భూషణ్ జాతీయ అవార్డు గ్రహీత జలంధర్ గౌడ్ మాట్లాడుతూ. ఈ అవార్డు నాకు రావడం ఎంతో సంతోషంగా గర్వకారణంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం నాపై మరింత బాధ్యతని పెంచుతుందనీ అన్నారు.

ప్రస్తుతం పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం అనేక విషపూరితమైన వాయువుల వల్ల పర్యావరణం ప్రకోపించడం ఓజోన్ పొర మందగించిపోవడంతో సూర్యుడు ద్వారా వచ్చే కిరణాలు నేరుగా భూమిపై పడటం వల్ల జీవకోటి అనారోగ్య పాలవు తుంది తెలిపారు. ప్రస్తుతం పెరిగిపోతున్న గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో ఎప్పుడు ఎండ ఉంటుంది ఎప్పుడు వర్షం పడుతుంది అనేది తెలియకుండా పోతుందనీ వెల్లడించారు. ప్రస్తుతం స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవాలంటే డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందనీ దానిని అధిగమించాలంటే ప్రస్తుతం ఉన్న తరుణంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, తమ పుట్టినరోజు పెళ్లిరోజు మరియు ప్రత్యేకమైన రోజులలో తమకు వీలైన చోట మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా ప్రయత్నం చేసినట్లయితే. పచ్చదనాన్ని పెంచుకోవడంతో పాటు గ్లోబల్ వార్మింగ్ ను అడ్డుకట్ట వేసినవారమవుతాం అలాగే ప్రతి ఇంటి వద్ద షాపుల వద్ద మొక్కలను, చెట్లను పెంచే వారికి ప్రభుత్వం పన్నుల్లో రాయితీలు ఇస్తే అది ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో మక్తాల ఫౌండేషన్ సభ్యులు మక్తాల పద్మవతి, కె. వెంకటేష్, అంజనేయులు, ఎ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'బ్లూమింగ్ డేల్' బాలల సందడి!! ః




ముషీరాబాద్, మేజర్ న్యూస్ :బ్లూమింగ్ డేల్ నృత్యాలయ ఆధ్వర్యం లో నిర్వ హించిన భరత నాట్య ప్రదర్శనలో బ్లూమింగ్ డేల్ బాలలు పాల్గొని తమ నాట్య ప్రతిభతో విశేషంగా అలరిం చారు. నగరం లోని పలు ప్రాంతాలనుండి పలువురు నృత్యగురువుల శిష్యబృందాలు కూడా నృత్యోత్సవంలో పాల్గొన్నాయి.'బ్లూమింగ్ డేల్' వ్యవస్థాపకులు డైరెక్టర్, నృత్యగురువులు జోస్ఫిన్, జోనిత,అఖిల్, జైరాజ్ పాల్గొన్నారు.వేడుకకు హాజరైన అతిథులును ఆత్మీయంగా సత్కరించారు.

# మధురానగర్‌లో వినాయకునికి ప్రత్యేక పూజలు

డాక్టర్ పి.వి రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : మధురానగర్ జి-14బ్లాక్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు చేసారు. నిర్వాకులు మల్లేష్‌గౌడ్, డాక్టర్ రవిశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సన్నీగౌడ్, ఉదయ్ కుమార్, లక్ష్మణ్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయ కవి రాపోలు సుదర్శన్ 'దాశరథీ(య)ం' ప్రయోగాత్మక దీర్ఘకావ్యం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శతవత్సర మహాకవి దాశరథికి శత పుటల దీర్ఘకావ్యం వినూత్నంగా, ప్రయోగాత్మకంగా రాసారు రాపోలు సుదర్శన్.దాశరథి నూరేళ్ళపండుగను తెలుగునేలపై సంబరాలు జరుగుతున్నవేళ రాపోలు సుదర్శన్ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ప్రత్యేక సంచికల రూపకల్పనలోనూ , రాష్ట్ర,రాష్ట్రేతర వేదికలపై ప్రసంగాలు చేయడం,దీనికి తోడు అనూహ్యంగా అమెరికా ప్రయాణం కావాల్సినంత తీరిక దొరడంతో రాపోలు వినూత్నంగా దాశరథి జీవితంపై దీర్ఘకావ్యం రాసారు. దాశరథి వ్యక్తిత్వం, ఉద్యోగజీవితం, ఉద్యమజీవితం, బహుముఖంగా విస్తరించిన దాశరథి ప్రతిభను అక్షరీకరించారు కవితాత్మకంగా!వ్యాసాలు, కవితలు ఈ సందర్భంగా వచ్చాయే కానీ ఇలా దీర్ఘకావ్యం రావడం రాపోలును సాహితీక్షేత్రంలో ఓ మైలురాయిలా నిలుపు తుందనడంలో సందేహంలేదు! తెలంగాణ ప్రజల జీవితాలను, ఉద్యమాలను శాసించిన ఆయన కవిత్వం సినిమాప్రపంచంలోనూ పున్నమిలా వికసించింది! ఇంటిపేరు దాశరథి/ఒంటిపేరు కృష్ణమాచార్య(పేజీ19), ఉద్యమమే తానై/తానే ఉద్యమమైందు(పే25),/ప్రేమికుల అనురక్తి,దేశభక్తి ప్రకృత్యాదుల అంశాలపై గీతాలూ లలితగేయాలు వచన కవితలు అనువాద రూపాలతో రూపుదాల్చాయి (పే49)/పదవి చిన్నదైనా.పెద్దదైనా ఆమూలాగ్రం దాన్ని అధ్యయనం చేసి సర్వశక్తులు వొడ్డి చేస్తున్న పదవికి వన్నెలద్దిండు(పే105)/సృజన సృజించిన దాశరథి జీవిత తలపుల తలుపులు తెరచి తెరచి వలబోసిన తలపోసిన దాశరథి జీవిత కొండను ఈ దీర్ఘ కవితాద్దమందు పట్టిచూపుట సాధ్యమే!?(పే118)..ఇలా..రాపోలు కవిత్వం సాగింది!! శిశోధయం, బాల్యం, విద్య,గురువులు, ఆర్థికస్థితిగతులు, ఉద్యమం,జైలు జీవితం,సాహిత్యం, ఉద్యోగజీవితం, పదవులు.... బహుముఖీనతలను రాపోలు కవిత్వం చేసాడు!!ఇది కవిత్వంలో ఓ ప్రయోగం... అభ్యుదయ కవితాపథంలో రాపోలు సృష్టించిన ఓ కొత్త అధ్యాయం!!

# రాష్ట్రపతికి ఆహ్వానం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బండారు దత్తాత్రేయ హరియాణా మాజీ గవర్నర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో కలిసి విజయదశమి సందర్భంగా 3 అక్టోబర్, 2025 తేదీన హైదరాబాద్ లో నిర్వహించే "అలై బలై" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం జరిగింది. వారిరువురి మధ్య సంభాషణ అదరణీయంగా కొనసాగింది. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ "అలై బలై" కార్యక్రమం గురించి రాష్ట్రపతి కి విశదీకరించారు. రాష్ట్రపతి ఈ కార్యక్రమం గురించి అనేక విషయాలు ప్రత్యేక ఆసక్తితో, అడిగి తెలుసుకున్నారు. ప్రేమ, ఆప్యాయత మరియు సోదరభావం చాటే "అలై బలై" కార్యక్రమం చాలా మంచిదని, అనేక సంవత్సరాలుగా ప్రతీ ఏటా మీ ఆధ్వర్యంలో కొనసాగడం సంతోషకరమని ప్రశంసించారు.

# గ్రేటర్ కమిషనర్ కర్ణన్‌తో కలిసి లంబోదరునికి కార్పొరేటర్ శ్రవణ్ ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో గుత్తేదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని గ్రేటర్ కమిషనర్ కర్ణన్ తో కలిసి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లంబోదరుని ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ లో గణనాధుడిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPALJUNIOR CIVIL JUDGE
RR DISTRICT, AT: RAJENDRANAGAR
O.S. NO 478 OF 2025
Between:
Smt. Satinder Kaur Chhatwal and others ... Plaintiffs
And
The Tahsildar, Rajendranagar Mandal, Ranga Reddy District and
All concerned ... Defendants

The General public is hereby informed that my clients Smt. Satinder Kaur Chhatwal, W/o. Late Sri. Tarvinder Pal Singh Chhatwal, Aged about 64 years, Occ: House hold, 2). Kamal Deep Kaur Marwah, D/o. Late Sri. Tarvinder Pal Singh Chhatwal, W/o. Brijender Pal Singh Marwah, Aged about 45 years, Occ: House hold, 3). Deepal Singh Chhatwal, S/o. Late Sri. Tarvinder Pal Singh Chhatwal, Aged about 40 years, Occ: Business, 4). Manleen Singh @ Manleen Singh Chhatwal, S/o. Late Sri. Tarvinder Pal Singh Chhatwal, Aged about 36 years, Occ: Business,. All are R/o. H. No: 2-4-67/18/8, Sunrise Homes, Ground Floor, Upperpally, Rajendranagar Mandal, Telanganahave filed the above suit in O.S.No478 of 2025for declaration of legal heirsand successors of Late Sri Tarvinder Pal Singh Chhatwal. The Hon'ble Court was pleased to order notice to the "All concerned" General public inviting objections for the above Suit filed by the Plaintiffs. In case, any person(s) have any objections, claims or interest to the above suit, they shall appear in person or through counsel before the Hon'ble Principal Junior Civil JudgeRR Districtat Rajendra nagar on25-09-2025at 10:30 A.M. failing which the above matter will be decided on merits & any objections received thereafter will not be entertained.

// BY ORDER OF THE COURT \\
M/s. ANITHA RAGHAVULA
Advocate
Office # 2-1-61, First Floor, Upperpally,
RR Dist., - 500045.
COUNSEL FOR PLAINTIFFS
Mob:9666662751

NOTICE
IN THE COURT OF HON'BLE
PRINCIPAL SENIOR CIVIL JUDGE:
M.M.DISTRICT: MALKAJGIRI
O.S.No. 638 of 2025
Between:
Balla Shadrack ...Plaintiff
And
The Tahsildar, Uppal Mandal, Uppal, M.M.District and others …Defendants
To
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiff is seeking relief for Declaration to Declare the Plaintiffas the legal heirof Late.Balla Venkatesh Ebenezer in respect of his Estate/ Property/suit schedule propertyi.e.Flat No.52, House No.2-20-3/h-52 (PTIN No. 1020215586) in 4th Floor of H- Block in Wing A of "Srinivas Heights" admeasuring a total area of 1210 Sq feet (inclusive of 1008 Sq. ft, built-up area, common and usable area of 202 Sq. ft) along with undivided share land of 55.06 Sq yards out of 16,819 Sq. yds or Ac. 3.19 gts, which is part of total land admeasuring 26,499 Sq. yds or Ac.5.19 gts in Part of Sy No's.57 and 58 situated at Adarsh Nagar, Uppal Khalsa Village, Uppal Mandal, Under G.H.M.C Uppal Circle, M.M. District, which is bounded by North: Open to Sky, South : Corridor, East: Open to Sky, West: Corridor and open to Skyand the above matter is posted to15/10/2025 for appearance of the person/s who is/are concerned with the Plaintiff (or) Late.Balla Venkatesh Ebenezer (or) Flat No.52, House No.2-20-3/h-52 as stated Supra,and are directed to appear by personal or through his/her/ their advocate/s on 15-10-2025 at 10.30 A.M. in the above suit before the HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: M.M. District at Malkajgiri, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
Sri K. Naga Prasad,
Advocates and Associates
O/o. Plot No. 7N/P, Road No.2,
Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE
XXI JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT,
AT HYDERABAD
O.S. No. 3507 OF 2025
BETWEEN:
1.Mandala Ashok,S/o Late Sri RamaSwamyAged about 60 years, Occ: Retd from service.
2.Mandala Dinesh Kumar S/o Mandala Ashok ,Aged about 31 years, Occ: Service
3.Mandala Ravali D/o Mandala Ashok ,Aged about 27 years, Occ: Service
All R/o H.No 8-2-228/1280/27, Jawaharnagar,Rehamathnagar,Yousufguda , Hyderabad.500 045.
...Plaintiffs
AND
1. The Tahsildar, Khairatabad Mandal Hyderabad 500 004
2. All Concerned …Defendants
To,
All Concerned.
…Defendant No.2
Please take notice that the above named Plaintiffs filed suit for Declaration to declare the Plaintiffs herein are the legal heirs of Late Smt Mandala Manga Rani and the same stand posted to 24-09-2025 if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.
//By order of the Hon'ble Court//
M/s MVR SURESH & ASSOCIATES
Advocate, Hyderabad.
Cell No. 9849164757

IN THE COURT OF THE HON'BLE
PRINICIPAL SENIOR CIVIL JUDGE,
R.R.DIST. AT: L.B.NAGAR
O.S. No. 543 OF 2025
Between:
1 Sri Bolisetty Veeraiah, S/o. Late Sri Bolisetty Guruvaiah Aged: 77 Years, Occ: Retired Employee H.No. 8-6-545, Plot No. 70, Srinivaspuram Colony, Karmanghat Village, Saroornagar Mandal, R.R.Dist 2 Sri Bolisetti Narsimha Rao, S/o. Bolisetty Veeraiah, Aged: 54 Years, Occ: Government Employee H.No. 8-6-545, Plot No. 70, Srinivaspuram Colony, Karmanghat Village, Saroornagar Mandal, R.R. Dist. 3 Smt. Ganna Madhavi Latha, D/o. Bolisetty Veeraiah W/o. Sri. Ganna Veeriah, Aged:50 Years, Occ: Home Maker R/o. Flat No. B4-308, Thattiannaram, Indu Aranya RTC Bus stand, Mansoorabad, R.R. District
...Plaintiffs
And
1 Sri Ankathi Appaiah, s/o Sri Ankathi Jayaramaiah Aged about 75 years, occ. Retired employee, r/o H.No.1-233, Karakkayala Gudem, Huzur Nagar Mandal, Suryapet District, TS 2. All Concerned ...Defendants
To
All Concerned ...Defendant No.2
NOTICE
Please take notice that the above named Plaintiffs have filed a suit for declaration of legal heirs of deceased by name Late Bolisetty Bharathi W/o. Bolisetty Veeraiah in respect of the suit schedule of property House bearing No. 8-6-545 G+1 on plot bearing No. 70, admeasuring 253 Sq. Yards or 219.83 Sq. mtrs in Survey No. 59, under ward No.8, Block No.6, Situated at Srinivasapuram Colony, Karamanghat village, Saroor nagar mandal, R.R.Dist under Greater Hyderabad Municipal Corporation L.B. Nagar Circle, and bounded by: North : 30' wide Road, South: Plot No. 71, East Plot No. 53, West : 25" wide Road.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and Late Bolisetty Bharathi W/o. Bolisetty Veeraiah they may appear before the Honble Court on 15/09/2025 at 10:30 A.M, if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.
BY ORDER OF THE HON'BLE COURT
K. Rama Murthy, Advocate,
H.No. 8-6-641, Plot No.5A1, Sairam colony, B.N.Reddy Nagar R.R.District.
Counsel for Plaintiffs

# ఘనంగా ఎల్ఐసీ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

## ఎల్ఐసీ ఉద్యోగిగా పని చేయటం గర్వకారణం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి జీవిత ధీమా కల్పిస్తుందని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ అన్నారు. సోమవారం ఆనంద్ బాగ్ లోని ఎల్ ఐసీ కార్యాలయంలో లైఫ్ ఇన్సూరెన్స్ 69 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇన్సూరెన్స్ వీక్ కార్యక్రమంలో భాగంగా ఎల్ ఐసీ ఆనంద్ బాగ్ బ్రాంచ్ మేనేజర్ బొంతు బిక్కు, అడ్మినిస్ట్రేషన్ అధికారి భాను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..1956 సెప్టెంబర్ 1 న ఎల్ ఐసీని 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో కలిపి ఆర్డినెన్సు ద్వారా భారత ప్రభుత్వం దీనిని స్థాపించారని తెలిపారు. తనకు ఎల్ ఐసీతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. తాను కూడా గతంలో ఎల్ ఐసీ ఉద్యోగిగా పని చేశానని చెప్పారు. తన 21 వ యేట మహబూబ్ నగర్ లో ఎల్ ఐసీ ఏజెంట్ గా జాయిన్ అయ్యాయని ఆమ తెలిపారు. అనేక బ్రాంచ్ లలో తాను పని చేసినట్లు ఆమె చెప్పారు. హైదరాబాద్ డివి జన్ ఆఫీసులో ప్రొగ్రామర్ గ్రేడ్ వన్ గా పని చేసి, 2005 లో తాను వీఆర్ఎస్ తీసు కున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తనతో పని చేసిన భాను మేడమ్ తో ఉన్న అనుబం ధాన్ని ఆనాటి జ్ఞాపకాలను కార్పొరేటర్ నెమరు వేసుకున్నారు. తాను ఎల్ఐసీ ఉద్యో గిగా పని చేసినందుకు తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఎల్ ఐసీ అంటే ఒక నమ్మకం విశ్వాసమన్నారు. దేశ వ్యాప్తంగా అనేక శాఖలతో విస్తరించిన ఎల్ ఐసీ లో పని చేయటం తనకు ఓ మధురానుభూతిని నింపిందన్నారు. భీమా రంగంలో ఎన్ని కంపెనీలు పోటీ పడుతున్నా, ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుని ఎల్ ఐసీ అగ్రగామిగా నిలబడింద న్నారు. ప్రతి ఒక్కరూ ఎల్ ఐసీ తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి,డెవలప్మెంట్ ఆఫీసర్స్, ఏజెంట్ లు, కస్టమర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటించండి.. స్నేహపూరిత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోండి

## గణేష్ మండపాల నిర్వాహకులకు సీపి సీవి.ఆనంద్ సూచన





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను నగర కమీషనర్ సీవి ఆనంద్ సోమవారం సందర్శించారు. ఈ మేరకు బోరబండ బస్టాప్ లాగే రహ్మత్‌నగర్ కూడలిలో కొలువు దీరిన వినాయక మండపాల్లో స్వామి వారి పూజలోపాల్గొన్న అనంతరం సీసీ టీవి కెమరాలు అలాగే ఫైర్ సేఫ్టీ లాంటి భద్రత పరమైన ఏర్పాట్లను సీపి పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న మండపాల నిర్వహికులతో ఆయన మాట్లాడుతూ తప్ప కుండా నిబంధనలు పాటిస్తు స్నేహపూరిత వాతావర్ణంలో ఉత్సవాలను, నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని సూచించారు. నిర్వాహకులు సీపిని శాలువాతో సత్కరించి పోలీస్ శాఖ సూచించిన ప్రతీ నిబంధన అమలు మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసిపి విజయ్ కుమార్, ఎస్ఆర్‌నగర్ ఏసిపి రాఘవేందర్ రావు, బోరబండ పీఎస్ ఎస్‌హెచ్ఓ సురేందర్ గౌడ్, డీఐ సైదులు, సెక్టార్ ఎస్సై నాగుల్ మీర, రహ్మత్‌నగర్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష్యులు బండపల్లి భవాని శంకర్, సభ్యులు రాజేందర్ గుర్తు, నట్‌రాజ్ యాదవ్, రవీందర్ రెడ్డి, అరుణ్ రుమార్ గౌడ్, త్రీమూర్తి యాదవ్, దేవేందర్, నిజామాబాద్ శ్రీను, బోరబండ ఉత్సవ కమిటీ సభ్యులు ఆనంద్, జాన్, కాసుల మహేష్ గౌడ్, రవీందర్, పి.ఆనంద్, శ్రీను, సురేందర్, శంకర్, పద్మారావు, మహేందర్, జీవన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో లడ్డును దక్కించుకున్న నాచారం వాస్తవ్యులు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : భాగ్యనగర గణేష్ ఉత్సవాలు అంటే గుర్తుకు వచ్చేది లడ్డూ వేలం పాట. ఏటా ఈ లడ్డూను దక్కించుకునేందుకు ఎంతోమంది పోటీపడుతుంటారు. కాగా సోమవారం నందనవనము కాలనీ సీవీఆర్ శ్రీకాంత్ రెసిడెన్సీ లడ్డు వేలం పాటలో రూ.53,500 నాచారం వాస్తవ్యులు ముప్పిడి రజిని కుమారుడు శివరాం, స్రవంతి దంపతులు దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో కమీటీ సభ్యులు సుధాకర్, రాజు, రఘునాథ్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, సురేష్ రెడ్డి, సుమంత్ రెడ్డి, తిమ్మారెడ్డి, సుబ్రమణ్యం, సందీప్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి సృజన్, నిఖిల్ అపార్ట్మెంట్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉస్మానియా ఆసుపత్రిలో బ్లడ్ డొనేషన్ సెంటర్ మిషన్‌ను ప్రారంభించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రి నూతనంగా రక్తదానం చేసే ప్రత్యేక మిషన్‌ను సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ మిషన్ ఏర్పాటువల్ల, నేరుగా వివిధ స్వచ్ఛంధ సంస్థలుగాని,ప్రజలుగాని రక్తదానం చేసేందుకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుంది. అత్యవసరంగా రోగికి రక్తం అవసరం ఉన్న రోగికి సత్వరమే రక్తంను అందించేందుకు ఎంతో దోహదపడుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ రక్తదాన మిషన్‌ను అందించినందుకు ప్రత్యేకంగా ఇన్‌టాస్ ఫౌండేషన్ సంస్థను,సి.ఎస్.ఆర్.సంస్థలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిఎస్/ఆర్.ఎం.ఓం. డా. సిద్దిఖీ,,బ్లడ్ సెంటర్ ఆఫీసర్ డా. శిల్పా,డా. శ్రీకాంత్,శ్రీనివాస్,కరుణాకర్ ,సుజాత, శివకుమార్‌లతోపాటు ఇన్‌టాస్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి

## పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: గణనాథుడు ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ కోరుకున్నారు.అమీర్ పేట డివిజనులోని బల్కంపేట ఎల్లమ్మను సోమవారం ఆమె దర్శించుకున్నారు.సాయిబాబా గుడి వద్ద ప్రతిష్టించిన గణపతి మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలను చేయించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ప్రజలందరిపై గణనాథుని ఆశీస్సులు ఉండాలన్నారు.వారంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.అదే విధంగా నవరాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మండప నిర్వాహకులు తదితరులున్నారు.

# దైవం ముందు అందరూ సమానమే

## మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి



అమీర్ పేట,మేజర్ న్యూస్: దైవం ముందు అందరూ సమానమేనని..అందుకు అన్నప్రసాద వితరణే నిదర్శమని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు.బల్కంపేట సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ సోమవారం నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఆమె ప్రసాద వితరణ ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు.ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ బేధభావాలు మనుషులు కల్పించుకున్నవని తెలిపారు. దైవానికి అటువంటి భావనలు ఉండవన్నారు.చిత్తశుద్ధితో మొక్కే భక్తులకు దైవం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.జీవితంలో ఎదురయ్యే మంచి చెడులు దైవలీలనే అని అభిప్రాయపడ్డారు. ప్రజలంతా ఆధ్యాత్మిక చింతన అలవరచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు ఎం.హనుమంత రావు, బల్కంపేట సంక్షేమ సంఘం వినాయక మండప నిర్వాహకుడు కొత్తపల్లి శంకర్ గౌడ్, సంఘం సభ్యులు అశోక్ యాదవ్,ప్రభు గౌడ్, వనం శ్రీనివాస్,తాళ్ళ రజనీకాంత్ గౌడ్, కొమ్ము రవి,కట్ట బలరాం, గోవింద్ రాజ్, నవీన్ కుమార్,భిక్షపతి గౌడ్,కొత్తపల్లి రాజు గౌడ్,శ్రీనివాస్ యాదవ్,గౌలికర్ మహేశ్ తదితరులున్నారు.

## సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : .సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరునికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టాలని శంభీపూర్ క్రిష్ణ ప్రజలకు సూచించారు. వినాయక చవితి ఉత్సవాల భాగంగా సోమవారం పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కాజిపల్లిలోని అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఆ విగ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల నవీన్, గద్దె నరసింహ, నాయకులు వినోద్ గౌడ్, షామీర్పేట్ రంగయ్య, సురేష్, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాలలో అగర్వాల్ సమాజ్ సభ్యులు భాగస్వాములు కావాలి

## అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గణేష్ నిమజ్జనోత్సవాల లో అగర్వాల్ సమాజ్ సభ్యులు భాగస్వాములు కావాలని, ప్రశాంత వాతావరణం లో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు జరగాలని అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఆకాంక్షించారు. నిమజ్జనోత్సవానికి సంబంధించి భక్తుల కోసం అవసరమైన సహకారం అందించేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. సోమవారం తెలంగాణ అగ్రవాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగ్రవాల్, గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, కార్యాలయ మేనేజర్ పవన్ డోకానియా, సహ మేనేజర్ శీతల్ అగ్రవాల్, కార్యాలయ సిబ్బంది రాజు , శివ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో సామూహిక గణేష్ నిమజ్జనోత్సవాలకు సమాజ సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అన్న ప్రసాద కార్యక్రమానికి కార్పొరేటర్‌కు ఆహ్వానం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : : వాడవాడల గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసినగర్ శివశక్తి యూత్ ఆసోసియేషన్ వారు అన్న ప్రసాద కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సబిహాబేగంను మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబి, బంగారు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో కార్పొరేటర్ శ్యామల హేమ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్7 లో శ్రీరామ్ సేన యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని సీతాఫల్ మండి బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ శ్యామల హేమ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ , కాలనీ మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో అమల ముదిరాజ్, సిరిసినగండ్ల యాదమ్మ, పద్మమ్మ, కిష్టమ్మ, సరిత ,అనూష, సుస్మిత ,మమత, నిర్మల ,సిద్ధి గణేష్ యూత్ కమిటీ నాయకులు మద్ది చైతన్య రెడ్డి ,కిరణ్ ,భావేష్ ,కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్ ,మనోహర్ ,శివ, శ్యామ్, అరుణ్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,ఎమ్మా భాష, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐడీ ఐ3 సిరీస్-6లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

## జెఎన్‌ఏఎఫ్ఏయూలో నిర్వహించిన ఐఐఐడీ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ)ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ)హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ3 సిరీస్-6లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.హైదరాబాదు చుట్టు పక్కలున్న ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిపుణులను ఓ వేదిక మీదకు తీసుకొచ్చి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఈ వేదిక దోహద పడింది. ప్రముఖ అభ్యాపసకులతో ప్రత్యక్ష పరస్పర చర్య ద్వారా వర్ధమాన ఆర్కిటెక్టులు, డిజైనర్లలోని డిజైన్ ప్రక్రియ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా ఐ3 సిరిస్-6ను నిర్వహించారు. బొమ్మారెడ్డి శ్రీధర్ రెడ్డి, మేఘనా దులాని గెహెన్వర్, మానస దేవభక్తునితో సహా ప్రముఖ ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తి దాయకమైన ప్రసంగాలు చేశారు. సమకాలీన డిజైన్ సవాళ్లు, వినూత్న పరిష్కారా లపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమం, వక్తలతో విద్యార్థులు సన్నిహితంగా సంభాషించడానికి, వృత్తిపై లోతైన దృక్పథాలను పొందేందుకు వీలు కల్పించింది. గీతం తరపున అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. స్నిగ్ధ రాయ్ విద్యార్థులను సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 10-12 ఆర్కిటెక్చర్, డిజైన్ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న ఆలోచనలు, అభ్యాసాలకు ఇదో వేదికగా తోడ్పడడమే గాక, ఔత్సాహిక ఆర్కిటెక్టులలో ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్, సహకార అభ్యాసానికి బాటలు వేసిన ఓ సుసంపన్నమైన అనుభవంగా మిగిలింది.

# మిస్.. మిసెస్ ...అందాల హొయలు

## కనువిందు చేసిన మిస్ & మిసెస్ బెలెజా తెలంగాణ గ్రాండ్ ఫినాలే



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మిస్ %డ% మిసెస్ బెలెజా తెలంగాణ గ్రాండ్ ఫినాలే సీజన్ -2 వేడుక గ్రాండ్ ఫినాలే ఆద్యంతం ఆకట్టుకుంది. సోమాజిగూడలోని హెూటల్ కత్రియాలో జరిగిన ఈ ఫినాలేను రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి నెరళ్ల మల్యాద్రి తో బెలెజా వ్యవస్థాపకురాలు వందన దాసరి, మిస్ ఇండియా ఏషియా పసిఫిక్, సోషలైట్ సుధా జైన్, టీమ్ సభ్యులు గుర్జీత్, సమీన్ , మహిళా సాధికారత న్యాయవాది, వ్యూహాత్మక వ్యాపార సలహాదారు నందినిలు కలిసి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.యువతులతో పాటు వివాహిత మహిళలు వయ్యారాల నడకలతో కనువిందు చేశారు. వీరిలో వైద్యులు, ఐటీ ఉద్యోగులు, ఫ్యాషన్ డిజైనర్లు, ఔత్సాహిక మోడళ్లు, గృహిణులతో పాటు విభిన్న రంగాలకు చెందిన 20 మంది ఫైనలిస్టులు పోటీ పడ్డారు. జ్యూరీ సభ్యులుగా వ్యవహరించిన డా. సుధా జైన్, వందన దాసరి, నందినిలు పోటీ పడ్డ వారు ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం, నడక, నడత, శక్తియుక్తులను విశ్లేషణ ఆధారంగా విజేతలను ప్రకటించారు. మిస్ కేటగిరీ: విజేతగా డి. కావ్యాంజలి, ఫస్ట్ రన్నర్-అప్‌గా కందకట్ల ప్రత్యూష, సెకండ్ రన్నర్-అప్‌గా వి. జానకీ దేవి ఎంపికవ్వగా, మిసెస్ కేటగిరీ విజేతగా ఇందిరా దేవి, ఫస్ట్ రన్నర్-అప్‌గా డా. పి. నిఖిలా రెడ్డి, సెకండ్ రన్నర్-అప్‌గా అవుల రేవతి లు విజేతలయ్యారు.బెలెజా వ్యవస్థాపకురాలు వందన దాసరి మాట్లాడుతూ వ్యవస్థాపకురాలు మీడియాతో మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కాద్నా..మహిళలకు సాధికారత కల్పించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. బెలెజా బ్రాండ్ అంబాసిడర్ డా. సుధా జైన్ మాట్లాడుతూ,"బెలెజా అనేది ఒక అందాన్ని ప్రదర్శించే వేదిక మాత్రమే కాదు. ఇది అవకాశాలను కల్పించే, నేర్చుకునే, నేర్చుకున్న విషయాలను అమలు చేయ డంలో సహాయపడే శక్తివంతమైన వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ చైర్మన్ మరియు సినీ నిర్మాత డా. మీర్ షేర్ అలీ ఖాన్, ఫ్యాషన్ డిజైనర్లు రూ?మా జైన్, సుమా రావు, హ్యాంపర్ భాగస్వాములు సత్వయా, మూలం ఈ తదితరులు హాజరయ్యారు.

# శ్రీ గణేష్ యూత్ వినాయకునికి ప్రత్యేక పూజలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వాడవాడల గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం పర్వత్‌నగర్ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు చేసారు. ఆ మహాగణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, వెంకటేష్, రామ్‌కోటి, మహేష్, రాజు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# 'తెలుగుతేజం' రత్నప్రసాద్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నగరానికి చెందిన సిటీకాలేజీ అధ్యాపకుడు డాక్టర్ ఎలిపి రత్నప్రసాద్‌కు 'తెలుగుతేజం పురస్కారం' వచ్చింది.వ్యవహార భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తె లుగు భాషా దినోత్సవ సంబరాలు (నరసరావుపేట) శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ ఛైర్మెన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఈ వేడుకను నిర్వహించారు. తెలుగుభాషా వైభవానికి , తెలుగు సాహిత్య వ్యాప్తికి ,విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ ఎలిపి రత్నప్రసాద్ ప్రభుత్వ సిటీ జూనియర్ కాలేజీ తెలుగు అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ ఎలిపి రత్నప్రసాద్‌కు 'తెలుగుతేజం ప్రతిభాపురస్కారాన్ని' ఈ వేడుకలో ప్రదానం చేసారు. శాలువా,జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.తనకు ఈ అవార్డు రావడం పట్ల రత్నప్రసాద్ ఆనందం వ్యక్తం చేసారు. రత్నప్రసాద్‌ను నగరానికి చెందిన పలు సాహితీసంస్థలు డా.ఎలిపికి అభినందనలు తెలిపారు.!!

# వేలంపాటలో గణపతి లడ్డూలను కైవసం చేసుకున్న పల్లా సోదరులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: గణపతి లడ్డూల వేలం పాటలో పెద్ద లడ్డూ, చిన్న లడ్డూ రెండింటినీ సోదురుల కుటుంబాలే కైవసం చేసుకున్న వేడుక రాజీవ్‌నగర్ కాలనీలో జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రాజీవ్‌నగర్‌లో కాలనీ గణేశ్ మండపం వద్ద ఆదివారం ఉదయం గణపతి హోమం, మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. అనంతరం సాయంత్రం లడ్డూ వేలంపాట పాడగా కాలనీ వాసులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. దీంతో వేలం పాట ఉత్కంఠ భరిత వాతావరణంలో ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరిగి పెరిగి లక్షల రూపాయల ధర పలికింది. పెద్ద లడ్డూను కాలనీలోని భవానీ శక్తి హోమ్స్ నివాసి పల్లా గణేశ్ కుమార్ కుటుంబం 1 లక్షా 5 వేల 116 రూపాయలకు గెలుచుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డూను కాలనీలోని ఎక్సెల్ ఎవెన్యూ నివాసి పల్లా హరిత నాగేంద్ర కుమార్ 75 వేల 116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. విజేతలిద్దరూ సోదరుల కుటుంబాలే కావడం విశేషం. విజేతలకు ఉత్సవ కమిటీ వారు లడ్డూలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కమిటీ సభ్యులు, కాలనీ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మాలల రోస్టర్ పాయింట్లను మార్చాలి

## మాలల ఐక్య సంఘాల నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రోస్టర్ పాయింట్లతో మాలల అవకాశాలకు గండి కొట్టొద్దని మాల ఐక్య సంఘాల నేతలు కోరారు. రోస్టర్ పాయింట్లను 20 నుంచి 16కు మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాల సంఘాల నేతలు పాల్గొని సోమవారం మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ వర్గానికి మద్దతుగా నిలుస్తున్నాడని ఆవేదన చెందారు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను వర్గీకరించిందని అన్నారు. ఈ వర్గీకరణతో మాలలు విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నట్లుగా ఆవేదన చెందారు. రోస్టర్ పాయింట్లను మార్చని పక్షంలో తమను ఈ డబ్ల్యూ ఎస్ లో చేర్చి పది శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎలక్షన్ల లోపు రిజర్వేషన్లలో మార్పులు చేయకుంటే కాంగ్రెస్ కి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అసెంబ్లీ, సెక్రటేరియట్లను సైతం ముట్టడించేందుకు భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల ఐక్య సంఘాల కోఆర్డినేటర్ మన్నే శ్రీధర్ రావు, జాతీయ మాల ఐక్యవేదిక అధ్యక్షుడు కరుణం కిషన్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి, మాల ఐక్యవేదిక అధ్యక్షుడు కన్నెం కిషన్, దాసరి విశాల్, అంజని కుమారి , రాజేష్, గిరిజ, సల్ల పవన్, మల్లేష్ ,ఆశ్రం, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థల భూ ఆక్రమణలపై విచారణ జరిపించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అతి తక్కువ ధరకు ప్రభుత్వం నుంచి భూములు తీసుకొని వందల కోట్లకు అమ్ముకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మిత్రునితో కలిసి వివరాలను మీడియాకు అందజేశారు. కూకట్పల్లి రంగనాయక చెరువు ప్రాంతంలో దాదాపు 128 ఎకరాలు 2021 లో మేడ్చల్ కలెక్టర్ హరీష్ , వెయ్యి రూపాయల కు గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ కు కేటాయించాడన్నారు. సర్వేనెంబర్ 627 629, 1011/1,1011/2,1011/3,1011/4, 1011/12 లలో ఉన్న ఈ భూములను సంస్థ ప్రజా ఉపయోగ పనులకు వినియోగించకుండా, స్వేర్ ఫేస్ ఇన్ఫ్రాసిటీ ప్రైవేట్ లిమిటెడ్, హిందూజా ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, యాగ అసోసియేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు వందల కోట్లకు అమ్మిందని ఆరోపించారు. వీరు కొన్న 128 ఎకరాలకు బదులు , మరికొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించి మొత్తం 168 ఎకరాలలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ పర్పస్ లో అమ్మకాలు చేపట్టారని వెల్లడించారు. అక్రమాలపై గత జూన్ 27న లోకాయుక్తలో ఫిర్యాదు చేశామని వెల్లడించారు. బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టి అక్రమాలకు తెరలేపిన ఈ సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బహుళ అంతస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు అందజేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని ఈ భూమాఫియాకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు.లేకుంటే ప్రభుత్వ ఖజానాకు వందల కోట్లు నష్టం చేకూరే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## విఘ్నేశ్వరుడిని భక్తితో పూజిస్తే సకల శుభాలు: బిజెపి సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడిని భక్తితో పూజిస్తే సకల శుభాలు కలుగుతా యని బిజెపి మౌలాలి డివిజన్ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నారు. మౌలాలి జవహర్ నగర్ కాలనీలో 'నరసింహ యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన గణేష్ మండపాన్ని ఆయన దర్శిం చుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన ఆయన గణనాధుడి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ పండుగల ను ఐక్యంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి యేటా జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాల ను భక్తి ప్రపత్తులతో జరుపుకుని విఘ్నేశ్వరు డి ఆశీస్సులు పొందాలని మేకల మోహన్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవీ రాజు, అసోసియేషన్ సభ్యులు శ్రేయస్ యాదవ్, విక్రమ్, సాయి, వరుణ్, సుచిత్, వినయ్, తిరుపతి, వర్ధన్, మణి తేజ, సరిత, జ్యోతి, దత్త సాయి, అద్వైతానంద, శరణ్య తదితరులు పాల్గొన్నారు

# వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీలను కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా, శాశ్వత ప్రాతిపదికన డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ నిరుద్యోగ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాధగోని సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 4490 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 2810 పాఠశాలల్లోనే పీటీలు ఉన్నారని అన్నారు. పీఈటిలు లేనటువంటి 1870 ఉన్నత పాఠశాలలో 170 పాఠశాలలకు మాత్రమే పిఈటి పోస్టులు కేటాయించబడి ఉన్నాయని తెలిపారు. మిగిలిన 1700 ఉన్నత పాఠశాలలో కేటాయింపులు లేవని అన్నారు. పి ఈ టి పోస్టులు సాంక్షన్ లేనటువంటి 1700 ఉన్నత పాఠశాలలకు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులు, 3100 ప్రాథమికోన్నత పాఠశాలకు పి ఈ టి పోస్టులను సాంక్షన్ చేసి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలంపిక్ పథకాలే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, క్రీడా హబ్ ల ద్వారా క్రీడలకు ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాల కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండే విధంగా కూడా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిరుద్యోగ నేతలు చాగంటి రాజేష్, వినోద్, నాగరాజు గౌడ్, వెంకట్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### జీడి బాలచందర్ గౌడ్, బీజెపి జిల్లా ఉప కోశాధికారి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక విగ్రహల నిమజ్జనోత్సవాన్ని ఘనంగా, ప్రశాం త వాతావరణంలో జరుపుకోవాలని బీజెపి జిల్లా ఉప కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన, విశ్వహిందూ పరిష త్ అఖిల భారతీయ ధర్మ ప్రచార అధ్యక్షులు రామరాజు,ప్రాంత సహ కార్యదర్శి రమేష్ లతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కు హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకు న్న ఆయనను, ఉత్సవ కమిటీ నిర్వాహకు లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీడి బాలచందర్ గౌడ్ మాట్లా డుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యా త్మిక భావనను మరింత పెంపొందిస్తాయ న్నారు. ముఖ్యంగా యువతలో భక్తిని, నిమజ్జన ఊరేగింపులో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## కలిసి కట్టుగా పని చేస్తేనే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నెరవేరుతాయి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్, స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో "సుస్థిర శక్తి వాతావరణ మార్పులు" అనే అంశంపై అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమమాన్ని సోమవారం ప్రారంభించారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి కన్వీనర్ , కోఆర్డినేటర్ డాక్టర్ కే ఎల్ వసుంధర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి.యేసురత్నం (ఉస్మానియా యూనివర్సిటీ) హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, శక్తి మన సమాజానికి జీవనాడి అని, మనం ఉపయోగిస్తున్న ఎక్కువ శక్తి వనరులు బొగ్గు, పెట్రోలు, గ్యాస్ ఇవన్నీ పరిమితమైనవని తెలియజేశారు. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ నివేదికల ప్రకారం గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలలో 70% కంటే ఎక్కువ భాగము శక్తి, వినియోగం వల్లే వస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాంకేతికపరమైన పరిజ్ఞానం మాత్రమే సరిపోదని, సామూహిక చైతన్యం విధానపరమైన మార్పులు, విద్య ఎంతో ముఖ్యమని చెప్పారు. సమాజంలో ఉండే పౌరులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధ్యమవుతాయని అన్నారు. అప్పుడు మాత్రమే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలుగుతామని తెలియజేశారు.కార్యక్రమ సహానిర్వాహకులు ఎం మాధవి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ , సెక్రటరీ కె కృష్ణా రావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజు, డైరెక్టర్ డాక్టర్ వి అనురాధ , కార్యక్రమ సహనిర్వాహకులు డాక్టర్ జి శిరీష, డాక్టర్ ఎం విద్యా భార్గవి, డాక్టర్ ఏ మైత్రేయి, ఏ అనూష , అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాధుడి మండపాలు దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గణ నాధుడి మండపాలను కాంగ్రెస్ నాయకు లు దర్శించుకున్నారు.ఈ సంద ర్భంగా గణనాధు డి ప్రత్యేక పూజలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకు లు వారిని శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.గణనాధుడి పూజలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, గౌతంనగర్ డివి జన్ అధ్యక్షుడు గ్యార ప్రవీణ్, సీనియర్ నాయకురాళ్లు, వివిధ డివిజన్ ల అధ్యక్షురాళ్ళు రోజారమణి, ఆశ, భాగ్యరాణి, షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# టెక్ మహీంద్రా భాగస్వామ్యంతో పేషెంట్ కాల్ సెంటర్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్ సోమవారం టెక్ మహీంద్రా తో కలిసి హైదరాబాద్‌లో ప్రపంచ ఆరోగ్య సేవల్లో ఉపయోగించే ఉత్తమ పద్ధతులతో అభివృద్ధి చేసిన అత్యాధునిక 24%ఇ%7 బహుభాషా కాల్ సెంటర్ ను ప్రారంభించింది. రోగులు సులభంగా డాక్టర్లను, సేవలను సంప్రదించేందుకు, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఈ సెంటర్‌ను రూపొందించారు. దీని ద్వారా రోగులకు అందుబాటులో, తక్కువ ఖర్చుతో కూడిన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే కేర్ హాస్పిటల్స్ ముఖ్య లక్ష్యం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ సీనియర్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్) వినోద్ రామన్, చీఫ్ హాస్పిటాలిటీ, పేషెంట్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ విజయ్ సేథి, వైస్ ప్రెసిడెంట్ %-% క్వాలిటీ, అక్రిడిటేషన్ రాజీవ్ చౌరే, నాంపల్లి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శశికాంత్ అగ్సారే, స్ట్రాటజీ, న్యూ ఇనిషియేటివ్స్ హెడ్ నవీన్ నారాయణన్, కాల్ సెంటర్ ఆపరేషన్స్ హెడ్ సిమ్రన్ కౌర్ సేథి పాల్గొన్నారు. టెక్ మహీంద్రా తరపున ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ ఘురా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణన్ కవిక్కల్, రీజినల్ ప్రాజెక్ట్ హెడ్ కార్తీక్ తో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మేషన్ టీమ్ సభ్యులు హాజరయ్యారు. టెక్ మహీంద్రాతో భాగస్వామ్యం ద్వారా ఆధునిక సిస్టమ్‌లు, తక్షణ అపాయింట్‌మెంట్ బుకింగ్ సదుపాయం, శిక్షణ పొందిన కాల్ సెంటర్ సిబ్బంది అందుబాటులోకి వస్తున్నారు. దీని వల్ల కేర్ ఆసుపత్రులన్నింటిలో వేగంగా స్పందన, రోగి అవసరాలను సమర్థంగా పరిష్కరించడం, రోగికి మొదటి నుంచి మంచి అనుభవం కల్పించడం సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కాల్ సెంటర్ ప్రధానంగా అందించే సేవలు:నరోగులు, వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉండే 24/7 సేవలు నదేశవ్యాప్తంగా ఉన్న అన్ని కేర్ ఆసుపత్రులకు పూర్తి సపోర్ట్,లిదేశీయ, అంతర్జాతీయ రోగుల కోసం 10 భాషల్లో లిబహుభాషా మద్దతు,ప్రతి నెలా లక్షల కాల్స్‌ను నిర్వహించగల, ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది నిపుణుల బృందం, అపాయింట్‌మెంట్‌లు, అత్యవసర పరిస్థితులు, రోగి ఫాలో-అప్ కోసం ఆధునిక టెక్నాలజీ వ్యవస్థలు,ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ చీఫ్ పేషెంట్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ విజయ్ సేథి మాట్లాడుతూ, "ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం సులభంగా, త్వరగా అందేలా చేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. ఈ కొత్త కాల్ సెంటర్ ఆ దిశగా ఒక పెద్ద అడుగు. ఎక్కడ ఉన్నా రోగులు మాతో వెంటనే, నమ్మకంగా కలిసే అవకాశం ఉంటుందని అన్నారు. కేర్ హాస్పిటల్స్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ "ఈ కొత్త కాల్ సెంటర్ ప్రారంభం మా రోగులు,వారి కుటుంబాల తో సంబంధాన్ని మరింత బలపరుస్తుంది. 24%ఇ%7 కాల్ సెంటర్ ద్వారా సేవలు త్వరగా, నమ్మకంగా అందుబాటులోకి వస్తాయి. ప్రజలు కేర్ సేవలను మరింత దగ్గరగా, కరుణతో, ఎప్పుడూ స్పందించే విధంగా పొందగలరన్నారు. కేర్ హాస్పిటల్స్‌తో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది" అని టెక్ మహీంద్రా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ ఘురా తెలిపారు. "పెద్ద స్థాయిలో కాల్ సెంటర్ కార్యకలాపాలను నడపడంలో మా అనుభవం,రోగులకు మంచి సేవలు అందించడం లో, ఆరోగ్య సేవల డెలివరీకి కొత్త ప్రమాణాలను తీసుకురావడంలో దోహదం చేస్తుంది" అని అన్నారు.

## వెంకటేశ్వర నగర్‌లో గణనాధుడికి ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లోని వినాయక మండపాన్ని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు,సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, తోటనాగేష్, డివిజన్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ప్రత్యేక పూజకు హజరైన ఆహుతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్, మౌలా లి డివిజన్ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, సాధిక్,మహేష్ గౌడ్, గణేష్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిహాంత్ సందడి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రిసినియా స్కైలైన్ లో గణేష సంబరాల్లో చిన్నారులు సందడి చేసారు. డార్విక్ నిహాంత్ శివునివేషంతో సమ్మోహనపరిచాడు. మంటపంలో వేషధారణ పోటీల్లో నిహాంత్ శివవేషధారణలో అలరించాడు

# సమగ్ర ఒబెసిటీ క్లినిక్ ప్రోగ్రామ్ ప్రారంభం

**- నోవో నోర్డిస్క్, అపోలో క్లినిక్స్ భాగస్వామ్యం**

**- అధిక బరువు, ఊబకాయం చికిత్సలో కొత్త అధ్యాయం**

**- అవగాహన, వైద్య రంగంలో సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యం**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలో సమగ్ర ఒబెసిటీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించేందుకు దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో ప్రపంచంలో అగ్రగామి నోవో నోర్డిస్క్, అపోలో క్లినిక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో దేశంలో పెరుగుతున్న అధిక బరువు, ఊబకాయం సమస్యను ఎదుర్కోనున్నారు. వైద్య సంరక్షణ ద్వారా ఊబకాయంతో బాధపడుతున్న వ్యక్తులను శక్తివంతం చేయడం, ప్రత్యేక ఒబెసిటీ కేర్ ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యం. దీని కోసం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో అపోలో క్లినిక్స్, నోవో నోర్డిస్క్ సమగ్ర ఒబెసిటీ కేర్ ఫ్రేమ్‌వర్క్ ను అమలు చేయనున్నాయి. జీవనశైలి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో ముందంజలో ఉన్న అపోలో క్లినిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్లినికల్ పాత్‌వే, డిజిటల్ పేషెంట్ సపోర్ట్ వంటి సౌకర్యాలతో సమగ్ర ఒబెసిటీ కేర్ ను అందించనుంది. ఇందులో భాగంగా రోగుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతారు. వీటిలో ఎడ్యుకేషనల్ వీడియోలు, బుక్ లెట్స్, బాడీ కంపోజిషన్ అనాలిసిస్ వంటివి ఉంటాయి. అదనంగా, క్యూఆర్-ఎనేబుల్డ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బీఎంఐ, నడుము, ఎత్తు నిష్పత్తి కొలిచే పరికరాలు అందుబాటులో ఉంటాయి. వీటి సహాయంతో రోగులు తగిన వైద్య పద్ధతులకు అనుసంధానం అవుతారు.

ఈ సందర్భంగా నోవో నోర్డిస్క్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, క్లినికల్, మెడికల్, రెగ్యులేటరీ డాక్టర్ మాయా శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ఊబకాయం నిరంతరం పెరుగుతోందన్నారు. దీనిని క్లినికల్ స్థాయిలో గుర్తించడం అంతగా జరగడం లేదన్నారు. ప్రాథమిక స్థాయిలో ఊబకాయాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఎలా గుర్తించాలి? ఎలా నిర్వహించాలి? అనే విధానాన్ని మార్చడం మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య నిపుణులకు బలమైన క్లినికల్ విద్య, రోగి కేంద్రీకృత సాధనాలు, మౌలిక సదుపాయాలు అందించనున్నామని చెప్పారు. దీని ద్వారా వ్యక్తిగత వైద్యం అందించవచ్చన్నారు. అధిక బరువు, ఊబకాయంతో బాధపడుతున్న కోట్లాది మంది భారతీయుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్ సీఈఓ శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం భారతదేశంలో ఊబకాయం, బరువు సంబంధిత క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు మా దీర్ఘకాలిక నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. జీవనశైలితో ముడిపడిన దీర్ఘకాలిక వ్యాధులను ఎదుర్కోవడంలో ఇది సహాయపడుతుందని చెప్పారు. విస్తృతమైన నెట్‌వర్క్ కలిగిన అపోలో క్లినిక్స్, ఊబకాయం నుంచి సంరక్షణలో నోవో నోర్డిస్క్ గ్లోబల్ నైపుణ్యం రోగులకు ఉపయోగపడనున్నాయని తెలిపారు. ఊబకాయంతో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన సహాయం అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.

## బాలల నృత్య సంబరం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అక్షయ సోషల్ కల్చరల్ అసోసియేషన్ (ఏఎస్‌సీఏ) నృత్యసంబరాలు వినాయకచవితి వేడుకల్లో జరిగాయి. డా.అనసూయ రఘురాం(నృత్యగురువు), ,ధూపం విజయలక్ష్మి, డా.లక్ష్మీలీల, డా.లక్ష్మీలీల, సంధ్యాలక్ష్మి, ప్రవల్లిక, అక్షయ..తదితర నృత్యగురువుల శిష్యబృందం ఈ వేడుకల్లో పాల్గొంది. ఈ వేడుకలో అక్షయ సంస్థ గురువులను సత్కరించింది. సీహెచ్ సీతారం, సీహెచ్ భవాని, ఏఎస్‌సీఏ టీం పాల్గొని బాలలను అభినందించారు. దేవస్థానం కమిటీ ఈవో లావణ్య పాల్గొన్నారు.

## బాల గణేష్ యూత్ గణపతికి ప్రత్యేక పూజలు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వాడవాడల గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం పర్వత్‌నగర్ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు చేసారు. ఆ మహాగణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, రాజు, వెంకటేష్, పవన్, చందు, కృష్ణ, భాష్కర్ తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో శ్రీరామ్ సేన యూత్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని సన్నిధిలో చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అభిషేకం పూజ నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్ ,మనోహర్ ,రంజిత్ ,శ్యామ్‌లు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## 'కొరుప్రోలు'కు ఎక్స్‌రే అవార్డు...!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :వచన కవిత్వంలో పాతబస్తీకి చెందిన కవి కొరుప్రోలు హరనాథ్‌కు ఎక్స్‌రే అవార్డు ప్రదానం చేసారు. ఎక్స్‌రే 44వ జాతీయ వచన కవితల పోటీలో ఆయన విజేతగా నిలిచారు. విజయవాడలో జరిగిన ఈ వేడుకలో ఐఏఎస్ డా.ఎండీ ఇంతియాజ్, కొమ్మర్ల కృష్ణవేణి,డా.జీ.ల క్ష్మీశ ఐఏఎస్ 'ఎక్స్‌రే' సంపాదకులు కొల్లూరి ఈ బహుమతి ప్రదానంలో పాల్గొన్నారు. ఈమేరకు తనకు పురస్కారం రావడం పట్ల కొరుప్రోలు హర్షం వ్యక్తం చేసారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

● డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 10,962 గుంతలను పూడ్చివేత ● ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్‌వి కర్ణన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సోమవారం కృష్ణా నగర్, నాంపల్లి బంజారాహిల్స్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్, మచ్చ బొల్లారం, లకిడికపూల్, జవహర్పూర లలో డ్రైవ్ చేపట్టారు. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు గుంతల పూడ్చివేత క్యాచ్ పిట్ లకు రిపేర్ చేశారు. సెప్టెంబర్ 1 నాటికీ నగరంలో మొత్తం 13,616 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 10,962 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 10,854 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 108 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 544 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 311 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 12 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి. **జోన్ల వారీగా వివరాలు:** ఎల్.బి.నగర్ జోన్‌లో 2,934 గుంతలు గుర్తించగా, 2,455 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. చార్మినార్ జోన్‌లో 2,289 గుంతలు గుర్తించగా, 1,890 గుంతలను పూడ్చడం జరిగింది. ఖైరతాబాద్ జోన్‌లో 1,802 గుంతలు గుర్తించగా, 1,424 గుంతలను పూడ్చడం జరిగింది. శేరిలింగంపల్లి జోన్‌లో 1,938 గుంతలు గుర్తించగా, 1,302 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. కూకట్‌పల్లి జోన్‌లో 1,972 గుంతలు గుర్తించగా, 1,737 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. సికింద్రాబాద్ జోన్‌లో 2,681 గుంతలను గుర్తించగా, 2,154 గుంతలను పూడ్చడం జరిగింది. జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

## చందానగర్ డివిజన్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ లో త్వరలో భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో త్వరలో పర్యటిస్తానని,త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆటోనగర్ లారీ యజమానుల సంక్షేమ సంఘం గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

### హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన సిఐ మహేష్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆటోనగర్ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మండపం వద్ద వినాయక నవరాత్రి వేగుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సొమవారం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు వనస్థలిపురం సిఐ టి. మహేష్‌గౌడ్, ఎస్.ఐ గిరీష్‌కుమార్‌లు హాజరై స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మహే ష్‌గౌడ్ మాట్లాడుతూ నవరాత్రులు భక్తితో పూజించిన గణనాదుని నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎండి సలావుద్దిన్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీధర్‌రెడ్డి, కె. కరుణాకర్‌రెడ్డి, బి. రాధాక్రిష్ణ, బాల్‌రెడ్డి, ఆర్. స్వామి, శనిగల కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, జంగారెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సుందరీకరణ

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సుందరీకరణ చేపట్టామని హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం గన్ పార్క్ జంక్షన్ , బిఆర్కె భవన్ దగ్గర సుందరీకరణను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ సురేఖ లతోకలసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్బంగా గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ .. అసెంబ్లీ సమీపంలో గన్ పార్క్ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడమే కాకుండా డిజిటల్ మెకానిజంతో కూడిన అత్యాధునిక డైనమిక్ వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిదంగా బిఆర్కె భవన్ కూడలిలో రకరకాల ఆకారాలతో ప్రజలకు విజ్ఞానం తోపాటు అహ్లదకరమైన వాతారణం, సంతోషాన్ని కలిగించే విధానంగా తీర్చి దిద్దామన్నారు. ఇవి దృశ్యపరంగా ఆకర్షణీయమైన ప్రదర్శనను సృష్టిస్తుందని, నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో అత్యధిక డిజిటల్ టెక్నాలజీ ను ఉపయోగిస్తూ సుందరవందనంగా రాన్నున్న రోజుల్లో తీర్చి దిద్దుతామని అన్నారు. ఇప్పటికే అనేక చోట్ల ప్రధానమైన కూడళ్లను సుందరంగా తీర్చి దిద్దామని, పర్యాటకులుగాని, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలుగాని ఒక్కసారి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తే వారు మళ్ళీ మళ్ళీ ఈ నగరాన్ని సందర్శించాలన్న భావం వారిలో కలగజేసే విదంగా నగరాన్ని సర్వసుందరంగా తీర్చిద్దిదామని తెలిపారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో గణేష్ మండపాలను సందర్శించిన కార్పొరేటర్ రాగం



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వెజిటేబుల్ మార్కెట్ లోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ డెవలప్మెంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఇటీవల జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మార్కెట్ పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో చర్చించి పనులను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే. రాంచందర్, లక్ష్మినారాయణ గౌడ్, నారాయణ, కర్ణాకర్ గౌడ్, లక్ష్మా రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోవింద్ చారి,



గోపి యాదవ్, మార్కెట్ సభ్యులు శ్రీనివాస్, ఖాజా పాషా,పాండు, మొయిస్ వెంకటేష్, హరి స్థానిక వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్‌న్యూస్ : ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరెల్లిలో గొలుసు చోరీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఓ వృద్ధురాలు గొలుసు చివరి జరిగిన ఘటన హయత్ నగర్ మండలం గౌరెల్లి గ్రామంలో సోమవారం జరిగింది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వీరమ్మ మధ్యాహ్నం సమయంలో ఆధార్ అప్డేట్ కోసం వెళ్లి వస్తుండగా గ్రామంలోని బొడ్రాయి దాటిన తర్వాత వెనక నుండి బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కుని వెళ్లారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నెలలు నిండని శిశువును కాపాడిన కిమ్స్ కడల్స్ బృందం

## కిమ్స్ కడల్స్‌లో శిశువుకు సంపూర్ణ చికిత్స.. కోలుకున్న బాబు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గుజరాత్ లోని సూరత్ నగరంలో ఉన్న తెలుగుకుటుంబానికి నెలలు నిండకముందే,ఏడో నెలలోనే ఒక మగబిడ్డ పుట్టాడు.పుట్టేసరికి కేవలం 1.1 కిలోల బరువు మాత్రమే ఉన్న ఆ శిశువుకు..అనేక ఆరోగ్యపర మైన సమస్యలు తలెత్తాయి.తీవ్రమైన సెప్సిస్ ,ఊపిరి అందక పోవడం,శరీరంలో పలు అవయవాలు పనిచేయకపోవడం లాంటివి వచ్చాయి. దాంతో అక్కడ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించడం మొదలుపెట్టినా ఫలితం లేక పోవడం తో ఆ బాబు తండ్రి సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిని సంప్రదించారు. ఎయిర్ అంబులెన్సులో తీసుకొద్దామని ప్రయత్నించినా, ఆ తండ్రి ఆర్థిక ఇబ్బందుల కారణంగా రోడ్డు మార్గం లో తీసుకురావాల్సి వచ్చింది. అలా తీసుకొచ్చిన బృందానికి మార్గదర్శకత్వం వహించి, ఇక్కడ ఆ బాబుకు చికిత్స అందించి, పూర్తిగా కోలుకునేలా చేసిన కిమ్స్ కడల్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్, చీఫ్ నియో నాటాలజిస్ట్ డాక్టర్ బాబు ఎస్. మదార్కర్ ఇందుకు సంబంధించిన వివరాల ను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.1300 కిలోమీటర్ల దూరం ఉండడంతో సుమారు 14-16 గంటల ప్రయాణం అవుతుంది. బాబును తీసుకొచ్చే అంబులెన్స్ తో పాటు మరో అంబులెన్సును కూడా పెట్టాం. అందులో ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయి.దారిలో నాసిక్‌లోను, మరికొన్నిచోట్ల సిలిండర్లు మార్చుకున్నాం. మధ్యమధ్యలో బాబుకు శ్వాసపరమైన ఇబ్బంది, గుండె కొట్టుకునే రేటు మారడం లాంటి సమస్యలు తలెత్తాయి. అయినా నిపుణులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కూడా అంబులెన్సులో ఉండడంతో వెంటనే వాటిని సరిచేయగలిగారు. అంత సుదూర ప్రయాణం కావడంతో సిబ్బంది కూడా కొంత అనారోగ్యం పాలయ్యారు. కొందరికి వాంతులు అయ్యాయి, నీరసపడ్డారు, తల తిరిగింది. అయినా బాబును సురక్షితంగా సికింద్రాబాద్ చేర్చాలన్న ఏకైక లక్ష్యంతో అంతా కలిసి కష్టపడ్డారు.మొత్తం మూడు బృందాలుగా వైద్యులు, నర్సులను పంపాం. ఈ బృహత్ ప్రయత్నంలో మొత్తం 31 మంది సిబ్బంది పాల్గొన్నారు. కిమ్స్ కడల్స్ రెడ్ హెల్త్ అంబులెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు మార్గం ద్వారా చిన్నారిని తరలించడంలో సహకరించారు. అలాగే 15 మంది వైద్యులు, నర్సులు, బయోమెడికల్ సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, 11 మంది బ్యాక్ ఎండ్ నిపుణులు, ఐదుగురు పరోక్ష సహాయ సిబ్బంది ఉన్నారు. వీరంతా నిర్విరామంగా కష్టపడి బాబును సురక్షితంగా సూరత్ నుంచి సికింద్రాబాద్ చేర్చారు. ఈ మార్గంలో కిమ్స్ అనుబంధ ఆస్పత్రులు ఆక్సిజన్ సిలిండర్లు అందించడం, ఇతర సాయం చేయడం కూడా చాలా ఉపయోగపడింది. ఇక్కడకు వచ్చిన తర్వాత పరీక్షిస్తే, బాబుకు మల్టీ ఆర్గాన్ సమస్యలు ఉన్నాయి. దాంతో ఇక్కడ మంచి చికిత్సలు అందించాం. దాదాపు రెండు నెలల పాటు బాబును ఆస్పత్రిలో ఉంచి చికిత్స చేశాం. దాంతో ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. 1.9 కిలోల బరువుకు చేరుకున్నాడు. వెంటిలేటర్, ఆక్సిజన్ తీసేసినా సాధారణంగానే ఉన్నాడు. తల్లిపాలు తాగుతున్నాడు. ప్రపంచంలో ఇప్పటివరకు ఇలా రోడ్డుమార్గంలో నెలలు నిండని శిశువులను తీసుకొచ్చిన గరిష్ఠ దూరం కేవలం 723 కి.మీ మన దేశంలో అయితే అది 513 కిలోమీటర్లే. అందువల్ల ఇది గిన్నిస్ రికార్డు అవుతుందని డాక్టర్ బాబు ఎస్. మదార్కర్ వివరించారు. బాబును తీసుకొచ్చిన బృందంలో డాక్టర్ సతీష్, డాక్టర్ రియాన్, డాక్టర్ సంతోష్, చిన్నా బ్రదర్, సనల్ బ్రదర్, అంబులెన్సు పైలట్లు ఆనంద్, మోహన్ తదితరులు ఉన్నారు. ఆస్పత్రితోపాటు కిమ్స్ ఫౌండేషన్ తరఫున సహాయం అందించిన సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, ఆస్పత్రి సీఈఓ డాక్టర్ అభినయ్ బొల్లినేని తదితరులందరికీ బాబు తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.తన బాబును కంటికి రెప్పలా కాపాడి, క్షేమంగా అప్పగించిన కిమ్స్ యాజమాన్యానికి, వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్రపురిలో 108 అడుగుల బెలూన్ వినాయకుడు
## భక్తులను అలరించిన అద్భుత ఆకర్షణ




హైదరాబాద్, మేజర్ న్యూస్‌బీ చిత్రపురి లో వినాయక చవితి సందడి అత్యంత వైభవంగా కొనసాగుతోంది. చిత్రపురి అధ్యక్షులు అనిల్‌కుమార్ వల్లభనేని ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 108 అడుగుల ఎత్తైన బెలూన్ వినాయకుడు భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ భారీ బెలూన్ వినాయక విగ్రహాన్ని ప్రత్యేక శ్రద్ధతో రూపొందించి, సాయంత్రం వెలుగుల కాంతుల మధ్య అలంకరించడంతో అద్భుతంగా మెరిసిపోతుంది. గణనాధుని ముద్దు ముద్దు రూపాన్ని చూసి చిన్నా పెద్దా అందరూ ఆకర్షితులవుతున్నారు.

**భక్తుల రద్దీ...** వినాయకుడిని దర్శించేందుకు వందలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన వారు గణనాధునికి పూజలు చేసి, ఫోటోలు తీసుకుంటూ ఆ క్షణాలను స్మరణీయంగా మార్చుకుంటున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ భారీ గణపతి ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.**ప్రత్యేకతలు..** 108 అడుగుల ఎత్తుతో దేశంలోనే అతిపెద్ద బెలూన్ వినాయకుడిగా నిలిచింది.భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు, పటిష్టమైన తాళ్లతో బెలూన్ ను కట్టడం జరిగింది. రాత్రివేళల్లో విద్యుద్దీపాల కాంతులతో విగ్రహం మరింత అలరారుతోంది.నిర్వాహకుల మాటలో"ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా చిత్రపురిలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ సారి భక్తులకు వినూత్న అనుభూతిని కలిగించేందుకు 108 అడుగుల బెలూన్ వినాయకుడిని ఏర్పాటు చేశాం. భక్తుల స్పందన అద్భుతంగా ఉంది" అని చిత్రపురి అధ్యక్షులు అనిల్‌కుమార్ వల్లభనేని తెలిపారు.భక్తుల ఆనందం "ఇంత పెద్ద గణపతిని ప్రత్యక్షంగా చూసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. పిల్లలు, పెద్దలు అందరూ ఉత్సాహంగా ఫోటోలు తీసుకుంటున్నారు. ఇది జీవితంలో మరచిపోలేని అనుభూతి" అని భక్తులు చెబుతున్నారు.

# ప్రజావాణికి 122 అర్జీలు

### జిహెచ్ఎంసి వ్యాప్తంగా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్న కమిషనర్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 63 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 36, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్ 6, ఇంజనీరింగ్, ఫైనాన్స్ అకౌంట్ 5 విభాగాలకు చొప్పున, ఎలక్షన్, విజిలెన్స్ విభాగాలకు రెండు చొప్పున, యు.బి.డి, అడ్మినిస్ట్రేటివ్, యు.సి.డి, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 3 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 59 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 25, శేరిలింగంపల్లి జోన్ లో 13, సికింద్రాబాద్ జోన్ లో 11, ఎల్బీనగర్ జోన్ లో 06, చార్మినార్ జోన్ లో 04 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, సత్యనారాయణ, వేణు గోపాల్, రఘు ప్రసాద్, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ ఎస్.పి (విజిలెన్స్) సుదర్శన్, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, సి.వి.ఓ మహేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# యూరాలజీ సర్జరీల్లో రోబోల యుగం

### ఏఐఎన్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన రోబో-ల్యాప్ సదస్సులో వైద్య నిపుణులు,
### దేశ, విదేశాల నుంచి వెయ్యి మంది హాజరు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: యూరాలజీ విభాగంలో చేసే శస్త్రచికిత్సల్లో రోబోల యుగం వచ్చేసిందని, అమెరికా లాంటి దేశాల్లో అయితే అది తప్పనిసరి కూడా అయ్యిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా అందరూ తమకు వీలైనంత చిన్న కోతలతో సర్జరీలు కావాలని అడుగుతున్నారని, ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్సల వల్ల తమకు ఇబ్బంది తక్కువనే భావన అందరిలోనూ వచ్చిందని అంతర్జాతీయ వైద్య నిపుణులు చెప్పారు. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన రోబో-ల్యాప్ 2025 సదస్సులో పలువురు విదేశీ వైద్య నిపుణు లు ఈ తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. యూరలాజికల్ చికిత్సల విషయంలో రోబోటిక్, లాప్రోస్కాపిక్ చికిత్సలలో వస్తున్న సరికొత్త టెక్నాలజీలపై చర్చించేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలతో పాటు ఇంగ్లండ్, అమెరికా, బెల్జియం, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం వెయ్యి మందికి పైగా యూరాలజిస్టు లు ఇందులో పాల్గొన్నారు. సంక్లిష్టమైన యూరాలజీ కేసులు, వాటికి చికిత్సలు ఎలా అందించాలన్న విషయమై నిపుణులు ఇందులో విస్తృతంగా చర్చించారు. శస్త్రచికిత్సలలో పాటించాల్సిన విధానాలు, భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం కావడం, ఈ స్పెషాలిటీలో రోగులకు అత్యుత్తమ చికిత్సలు అందించడంపై ఏఐఎన్‌యూ నిర్వహించిన ఈ సదస్సు ఉత్సాహవంతంగా సాగింది. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో పలు వర్క్ షాప్‌లు, సంక్లిష్టమైన కేసుల గురించిన చర్చలు, భవిష్యత్తు టెక్నాలజీలు యూరాలజీ, నెఫ్రాలజీ చికిత్సలను ఎలా మారుస్తాయన్న అంశంపై అత్యున్నత స్థాయి సమీక్షలు జరిగాయి ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి. మల్లికార్జున మాట్లాడుతూ, "రోగులకు చికిత్స అందించే విషయంలో అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని అమలుచేయాలని ఏఐఎన్‌యూ ఎప్పుడూ భావిస్తుంది. రోబో-ల్యాప్ 2025 సదస్సు కేవలం శస్త్రచికిత్సల్లో వస్తున్న కొత్త మార్పులు ప్రదర్శించడానికి కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులంతా ఒక్క వేదికమీదకు చేరి, వారి ఆలోచనలు పంచుకుని యూరాలజీ చికిత్సల భవిష్యత్తును సమిష్టిగా పునర్నిర్వచించాలన్నదే మా ఉద్దేశం అన్నారు. ఈ స్థాయి సదస్సుల నిర్వహణ ద్వారా యూరాలజీ రంగంలో రోబోటిక్, మినిమల్లీ ఇన్వేజివ్ చికిత్సల్లో సరికొత్త







విజయాల గురించి అందరికీ తెలుస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా అందరూ తమకు వీలైనంత చిన్న కోతలతో సర్జరీలు కావాలని అడుగుతున్నారు. దానివల్ల నొప్పి తక్కువ ఉండడం, త్వరగా కోలుకుని తమ పనులు చేసుకోవడం సాధ్యమవుతుందని వారికి తెలుసు. కానీ, అలాంటి శస్త్రచికిత్సలు, ముఖ్యంగా యూరాలజీ విభాగంలో వైద్య కళాశాలల్లో ఇంతకుముందు నేర్పలేదు. అందువల్ల ఇప్పటికే ఈ రంగంలో ఉన్నవారు వీటిపై తమ విజ్ఞానాన్ని పెంచుకుని తమ స్వదేశాలకు లేదా సొంత రాష్ట్రాలకు వెళ్లి అక్కడి రోగులకు సంతృప్తికరమైన చికిత్స అందించడానికి ఈ సదస్సు వారికి ఎంతగానో ఉపయోగపడింది. దీనికి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలతో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, గల్ఫ్ దేశాలు.. ఇలా పలు దేశాల నుంచి వైద్యులు వచ్చి రోబోటిక్, ల్యాప్రోస్కాపిక్ శస్త్రచికిత్సలు చేయడం, వాటిలో ఉండే టెక్నిక్‌లు, నైపుణ్యాల గురించి వివరంగా నేర్చుకున్నారు. మన దేశంతో పాటు విదేశాల్లో కూడా యూరాలజీ చికిత్సలను మరింత మెరుగుపరచాలన్న ఏఐఎన్‌యూ నిబద్ధతకు ఈ సదస్సు నిదర్శనం. ఇది లాప్రోస్కాపిక్, రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలకు ఒక కరదీపికలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఏఐఎన్‌యూ సీఈఓ సందీప్ గూడూరు మాట్లాడుతూ ,యూరాలజీ రంగంలో అత్యున్నత స్థాయి చికిత్సలు,నిరంతర అధ్యయనం, సాంకేతిక ఆవిష్కరణల దిశగా ఏఐఎన్‌యూ నిబద్ధతను రోబో-ల్యాప్ సదస్సు ప్రతిబింబిస్తుంది. ఆవిష్కరణలకు హద్దులు ఉండకూడదని ఏఐఎన్‌యూ భావిస్తుంది. రోబో-ల్యాప్ సదస్సు ఈ స్ఫూర్తికి నిదర్శనం" అన్నారు.

# ఇది కదా భక్తి అంటే,,,

## చేతల్లో చూపి...నలుగురికి ఆదర్శంగా నిలిచి ప్రశంసలందుకొంటున్న జేవీహెచ్ఎఫ్ టీం





చార్మినార్, మేజర్ న్యూస్: వినాయక చవితి వచ్చిందంటే చాలు వాడవాడలా గణేష్ మండపాలు వెలుస్తాయి. మండపం మొదలైన నాటి నుంచి వినాయకుడి నిమజ్జనం వరకు డీజేలు, సంబరాలు. వీటి గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ప్రతి మండపం కమిటీ లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఇలా దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు భక్తీ పేరిట ఖర్చుఅవుతాయి. ఖర్చు చేయడం మంచిదే కానీ ఆ ఖర్చు ఓ మంచి కోసం ఉపయోగపడాలన్నదే నిజమైన భక్తీ ఉద్దేశం. కానీ ఆచరణలో సాగుతుందేమిటో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇలాంటి వాతావరణంలో పేదల సేవలో నిమగ్నమై నిజమైన భక్తి అంటే ఇదేనని చాటి చెప్పింది జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ ఆసోసియేషన్ (జేవీహెచ్ఎఫ్) టీం. వినాయకుడిని ప్రశసన్నం చేసుకొనే కార్యక్రమానికి జేవీహెచ్ఎఫ్ టీం శ్రీకారం చుట్టింది. వినాయకచవితి అసలు ఉద్దేశం సందేశం ఇదేనని చాటి చెప్పి నలుగురికి ఆదర్శంగా నిలిచింది. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న పాతబస్తీలోని దూద్ బౌలీ ఉందానగర్ లో దాదాపు 105 మంది సభ్యులు జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ ఆసోసియేషన్ (జేవీహెచ్ఎఫ్) టీంగా ఏర్పడి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో పేదలకు చేరువయ్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేదవాళ్ళలలో చాలా వరకు కడుపు నిండ తిండి, విద్యా, వైద్యం కోసమే ఎదురు చూస్తారు. ఆ అవసరం తీర్చే వారినే పేదలు దేవుడి రూపంగా భావిస్తారు. అందుకే వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఈ పేదలకు చేరువైతేనే గణేషుడికి నిజమైన భక్తీ చాటుకొనేవారమవుతామని జేవీహెచ్ఎఫ్ టీం భావించింది. ఇందులో భాగంగా పేద విద్యార్థుల ఫీజుల కోసం దాదాపు 25 మందికి రూ.25వేల చొప్పున రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. విద్యయే ప్రగతికి బాట వేస్తుంది. అందుకే పేద విద్యార్థులకు జేవీహెచ్ఎఫ్ టీం బాసటగా నిలిచింది. ఇక వైద్యం కోసం ఇబ్బందులకు గురైన ఇద్దరు పేదలకు ఒక్కోక్కరికి రూ.50వేల చొప్పున లక్ష రూపాయల మేర ఆర్థిక సహాయం అందించారు. భక్తీ పేరిటే డీజేలకు డేకరేషన్ కు లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం కంటే దేవాలయాలను సంరక్షించుకోవడం కూడా ముఖ్యంగా భావించి జేవీహెచ్ఎఫ్ టీం స్థానికంగా ఉండే ఓ దేవాలయానికి రూ.40వేల ఆర్థిక సహాయం అందించడమే కాకుండా మరో దేవాలయానికి దీపారాధన, నిర్వాహణ కోసం రూ.50వేల ఇచ్చి వినాయకుడిపై భక్తీ ఇలా చాటాలని చేతల్లో చేసి చూపించారు. ఇదే వినాయక నవరాత్రుల్లో బాగంగా రూ.1500 విలువ చేసే రేషన్ కిట్లను 300 కుటుంబాలకు మొత్తంగా రూ.4లక్షల 50వేల విలువచేసే వాటిని అందజేశారు. జేవీహెచ్ఎఫ్ టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీపీ స్నేహ మెహ్రా ఈ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేవీహెచ్ఎఫ్ అధ్యక్షులు సుమిత్ కుమార్ గౌడ్ ఆ టీం సభ్యులు పాల్గొన్నారు. జేవీహెచ్ఎఫ్ టీం చేపట్టిన ఈ కార్యక్రమాన్నిచూసిన ప్రముఖులంతా ప్రశంసలు కురిపించారు. వినాయకుడికి భక్తి చాటడం అంటే ఇది అని జేవీహెచ్ఎఫ్ టీం కార్యక్రమాల గురించి వారు ప్రస్తావిస్తున్నారు. ఈ సందర్భంగా జేవీహెచ్ఎఫ్ అధ్యక్షులు సుమిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడం వెనక తమ టీం సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. మున్ముందు కూడా ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరింపజేస్తామని వెల్లడించారు. ప్రతి పండుగకు తమ సేవా కార్యక్రమంతో భక్తీ అంటే ఇలా ఉండాలని నలుగురికి చాటి చెబుతామని ఆయన వెల్లడించారు.

## జాతీయ స్థాయిలో యాక్సిస్ బ్యాంక్ స్పర్శ్ వీక్ 2025 'రైజింగ్ ద బార్'

AXIS BANK

అమీర్ పేట,మేజర్ న్యూస్:అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, దేశవ్యాప్తంగా ఉన్న 5,868 బ్రాంచ్‌లలో 1 లక్షకు పైగా ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రతిష్టాత్మక కార్యక్రమం 'స్పర్శ్ వీక్ 2025'ను ఈ రోజు ప్రకటించింది.సెప్టెంబర్ 1 నుండి 5 వరకు జరగనున్న ఈ ప్రాధాన్యతగల వారోత్సవంలో,బ్యాంక్ నాయకత్వం మరియు ఉద్యోగులు దేశవ్యాప్తంగా కస్టమర్లతో నేరుగా సంప్రదింపులు జరిపి, బ్యాంక్‌ను నిర్వచించే సేవా మనోభావాన్ని జరుపుకుంటారు."రైజ్ ద బార్" అనే థీమ్‌తో,ఈ ఏడాది స్పర్శ్ వీక్ కస్టమర్ అనుభవం,ఉద్యోగుల భాగస్వామ్యం మరియు నాయకత్వం కనిపించే విధానాన్ని కొత్త మోతాదులో నిర్వచించనుంది.ఇప్పటికే మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన స్పర్శ్ వీక్,యాక్సిస్ బ్యాంక్ సంస్కృతిని నిర్వచించే నాలుగు ప్రధాన మంత్రాలపై ఆధారపడి ఉంది.ఓన్ ది బ్రాండ్ ఓన్ ది కస్టమర్,యాక్ట్ విత్ స్పీడ్,మరియు జీరో పెండెన్సీ ఎండి అండ్ సీఈఓ అమితాబ్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునీష్ శార్దా, సుబ్రత మహాంతి,నీరజ్ గంభీర్ సహా 40 మందికిపైగా సీనియర్ నాయకులు,దేశవ్యాప్తంగా 40 నగరాలు సందర్శించి,కస్టమర్స్ తో నేరుగా సమావేశమవడం,ఫ్రంట్‌లైన్ బృందాలకు మార్గనిర్దేశనం చేయడం, మరియు బ్యాంక్ విలువలను పునరుద్ఘాటించే ప్రత్యేక సెషన్లను నడిపించడం జరుగుతుంది.స్పర్శ్ వీక్ ప్రారంభంపై స్పందిస్తూ,యాక్సిస్ బ్యాంక్ ఎండి అండ్ సీఈఓ అమితాబ్ చౌదరి మాట్లాడుతూ "స్పర్శ్ అనే కార్యక్రమం మన ప్రయత్నాల మధ్యభాగంలో ఉండటంతో, మేము గ్రాహకులపై ఉన్న అంకితభావాన్ని మరింతగా గట్టి పట్టుకుని,ప్రతి రోజూ వారి ఆనందానికి కట్టుబడి పని చేస్తున్నాము.ఇది కేవలం ఒక వారపు వేడుక మాత్రమే కాదు, మనం నిర్మించుకుంటున్న కల్చర్‌కు ఒక గుర్తు %–% ఇక్కడ ప్రతి పరస్పర చర్య ద్వారా విలువను సృష్టించడానికి, ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందించడానికి అవకాశం ఉంటుందన్నారు.మా దృష్టి %–% ప్రతి కస్టమర్ ఆర్థిక ప్రయాణంలో,యాక్సిస్ బ్యాంక్‌ను అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా మారుస్తుంది %–% అది సానుభూతి,మరియు సేవా శ్రేష్ఠతతో నిర్వచించబడుతుంది.కస్టమర్లను ప్రత్యేక అనుభవాల ద్వారా ఆకర్షించడం స్పర్శ్ వీక్ 2025లో,కస్టమర్లను ఆకట్టుకునే విధంగా రూపొందించిన,అధిక ప్రభావాన్ని కలిగించే పలు కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు.

## సత్యా నగర్ కాలనీలో రూ.63 వేలు పలికిన లడ్డూ వేలం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సత్య నగర్ కాలనీలో నిర్వహించిన లడ్డూ వేలం పాట లో రూ.63 వేలకు సొంతం రమేష్ చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన నిమజ్జన ర్యాలీలో స్థానికులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నృత్యాలు, మహిళల బతుకమ్మ ఆటలు ఆకట్టుకున్నాయి. అనంతరం కాలనీవాసులు వినాయకుడిని సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కాలనీ పెద్దలు గడ్డం వెంకటేష్, గడ్డం బాలకృష్ణ, గడ్డం సత్తయ్య, గడ్డం బాలు, గడ్డం నాని, మురళి, విగ్నేష్, నరేందర్, శేఖర్, నవనీత నాగమణి, రాణి, దివ్య, సాయి దీపిక, ఉమా, లక్ష్మమ్మ, జ్యోతి, చంద్రకళ. నవనీత. లావణ్య.భాగ్య.గంగు. గడ్డం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## వేలంపాటలో గణపతి లడ్డును దక్కించుకున్న చేసుకున్న తిరుపతిరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి డివిజన్ హెచ్ ఏ ఎల్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా జరిగిన లడ్డూ వేలం పాటలో మాధవరం కృష్ణారావు యువసేన అధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు తిరుపతిరావు పాల్గొని రూ.80 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ నంధర్భంగా కాలనీ వాసులు వసంతరావు, లక్ష్మణ్ కుమార్, సురేష్, పొలాడి రాజు, రమేష్ రెడ్డి, శశివర్ధన్, శ్రీకాంత్ తదితరులల అభినందనలు తెలిపారు.

## గౌతంనగర్ వినాయక నిమజ్జనం వైభవం



చందానగర్ మేజర్ న్యూస్ : పటాన్చెరు పట్టణంలోని గౌతంనగర్ కాలనీలో ఐదు రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు శ్రీ విఘ్నేశ్వర స్వామిని శిరస్సున మోస్తూ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్ నేతృత్వంలో శోభాయాత్ర ప్రారంభమైంది. బీజేపీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి కొల్లోల సుజాత ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాట ఘనంగా జరిగింది. లడ్డూ వేలంపాట అనంతరం విద్యుత్ అలంకరణల మధ్య శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. చిన్నారులు, యువకులు, మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ పాల్గొన్నారు. రాజు ముదిరాజ్, వినోద్ ముదిరాజ్, సాయి చందు ముదిరాజ్, నాగసాని జగదీష్ ముదిరాజ్ తదితరులు సేవలందించారు. అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు సాగిన ఈ ఉత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చివరగా శ్రీ మహా గణపయ్యను సాయిచెరువులో గంగమ్మ తల్లి వడికి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివచిట్ల మీడియా సంచాలకులు శ్రీకాంత్ సునీత దంపతులు, సంజన, స్ఫూర్తి, భావన, కన్నయ్య, హారిక, సాయి తేజతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం – వూ స్కూల్ వారి గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

### హాజరైె స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం గణేష్ ఉత్సవ కమిటి – వూ స్కూల్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన సహజ గణపతిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం చైర్మన్ ఎన్.సి. వెంకట్ ఆచార్య సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోరుతు చిరుదాన్యాలతో సహజ గణపతిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజానికి మంచి సందేశం అందించే విధంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న కళాక్షేత్రం వారు, వూ స్కూల్ మేనేజ్‌మెంట్ నిర్ణయం పట్ల సంజయ్‌కుమార్ హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి కృష్ణకుమారి, మనోజ్ఞ, వూ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన డా.లీడర్ నర్సింహారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సోమవారం తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్, మల్కాజ్గిరి పార్లమెంట్ డా.లీడర్ నర్సింహారెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ను సంక్షోభం నుండి ప్రపంచ స్థాయి తీసుకువెళ్ళినా ఘనత ఆయనదని, ఆకాశమే హద్దుగా సరికొత్త ప్రణాళికలతో ఆంధ్రప్రదేశ్ ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. నాటి హైటెక్ సిటీ నుండి నేటి క్వాంటం వ్యాలీ దూసుకుపోతున్న నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయ్యి నేటికి ముప్పై ఏళ్ళు గడిచినందున ప్రత్యేక శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని అన్నారు.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రభుత్వం కృషి

### రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళ ఆర్థిక,సామాజీక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజా భవన్‌లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాలవారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 46వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి రూ.122 కోట్లు విడుదల చేశామని,రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప,రొయ్యల పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారినుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఏటా రూ.20వేల కోట్లు వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి,మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులుచేస్తూ రూ.21,600కోట్లు వడ్డీలేని రుణాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,సెర్ఫ్ సి.ఈ.ఓ. దివ్య తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓలు-సూపర్‌వైజర్లు నిరంతరం అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేయాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంగన్‌వాడి కేంద్రాలద్వారా పిల్లలు, గర్భవతులు,బాలింతలకు సమయానికి నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించాలని,సిడిపిఓలు-సూపర్‌వైజర్లు నిరంతరం అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేయాలి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత సిబ్బందికి సూచించారు. సోమవారం యూసుఫ్‌గూడ ఆరోగ్యనగర్‌లోనగల నాట్కొ అంగన్‌వాడి కేంద్రం,సుభాష్‌నగర్‌లోగల మరో అంగన్‌వాడి కేంద్రాలను ఆమె సందర్శించి,పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు,గర్భవతులు,బాలింతలకు నాణ్యమైన పోషక ఆహారంను అందించాలని,గర్భవతులకు క్రమం తప్పకుండా టీకాలుకూడా అందించాలని ఆమె సూచించారు. జిల్లాలో వర్షాలు తరచుగా పడుతున్నందున వచ్చే పిల్లలకు వ్యాధులు సోకకుండా వారి ఆరోగ్య పరిరక్షణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా యాప్‌ను పరిశీలించి,సిబ్బందికి తగిన దిశా నిర్దేశం చేసి,పిల్లల సంఖ్య,స్టాక్ వివరాలు,హాజరు పట్టికనుకూడ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,సి.డి.పి.ఓ. పుష్ప,భారతిరత్నం,టీచర్లు చంద్రకళ,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆర్జీలపై సత్వరమే అధికారులు స్పందించాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజలు ప్రజావాణిలో అందించిన ఆర్జీలపై సత్వరమే అధికారులు స్పందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరవన్ పలాని,డి.ఆర్.ఓ.వెంకటాచారిలతోకల్సి ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిశీలించి,తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వికలాంగులు,వయో వృద్ధుల ఆర్జీల సమర్పణ సులభతరం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ప్రవేశపెట్టిన వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఆర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో 164 ఆర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. డా. సురేందర్, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కోర్స్ అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల నాలుగో తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ రోజు ఇంటర్వ్యూలు ఉంటాయని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

## వనస్థలిపురం బిజెపి పూర్తి స్థాయి కమిటీ ఎంపిక

### కమిటీని ప్రకటించిన అధ్యక్షుడు కాటం క్రాంతిగౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ వనస్థలిపురం డివిజన్ కమిటి ఎన్నిక జరిగింది. సోమవారం పార్టీ డివిజన్ అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్ డివిజన్ పార్టీ కమిటిని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గంగపురం రామాంజనేయులుగౌడ్, దాసోజు దయాకర్ చారి, బొడ్డుపల్లి వెంకటేష్‌కురుమ, కొత్త అభినందన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఆది నర్సింహ్మారావు, అరుణ్‌కుమార్ జోగి, చీల రోజాగుప్తా, కార్యదర్శులుగా పోరెడ్డి రామ్‌రెడ్డి, బంటు అశోక్, గోపినాయక్, పురం రక్షిత్‌రెడ్డి, కోశాధికారిగా అశోక్ వాగ్మోడ్, ఓబిసి మోర్చా అధ్యక్షుడుగా కుంచ అనిల్‌కుమార్‌గౌడ్, యువ మోర్చా అధ్యక్షుడుగా నీళ్ల హరిచరణ్‌గౌడ్ లను ఎన్నిక చేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్ తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుల ఆదేశానుసారంతో వనస్థలిపురం బిజెపి పార్టీ కమిటిని ఏర్పాటు చేశామని, పార్టీ నాయకులు, ప్రజల సహకారంతో వనస్థలిపురంలో పార్టీని మరింత బలోపేతం చేస్తు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ కమిటి ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా అధ్యక్షుడు కాటం క్రాంతిగౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 51 వేల రూపాయలు పలికిన వరుణ్ డెవలపర్స్ వారి గణనాధుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని వరుణ్ డెలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాదుడి లడ్డూ వేలం పాటలో 51 వేల రూపాయలు పలికింది. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని కొప్పుల మహేష్ కుమార్‌గౌడ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వరుణ్ డెలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు మహేష్ కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందించి అడ్డూను అందజేశారు. మహేష్ కుటుంబాన్ని స్వామి వారు చల్లగా చూడాలని ప్రార్థించారు. విశేష పూజలందుకున్న స్వామి వారి లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందని మహేష్ కుమార్‌గౌడ్ అభిప్రాయం వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాలు

### ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

### 5వ రోజు ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి వారి ఆధ్వర్యంలో ప్రశాంత్‌నగర్‌లోని యూత్ అసోసియేషన్ గ్రౌండ్‌లో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు సాయంత్రం జరిగిన గణపతి పూజ కార్యక్రమంలో భాగంగా జక్కిడి ప్రసన్న వారి బృందంతో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది ఉత్సవాలను పురస్కరించుకొని టి. పిసిసి చైర్మన్ మధుయాష్కి గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గణనాధుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మధు యాష్కి గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్‌గౌడ్, కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి పూజలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాధిపతి వినాయకుని పూజించడం ద్వారా చేపట్టే పనుల్లో ఆటంకాలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. గణపతి నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు మట్టి విగ్రహాలతోనే పూజలు జరుపుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, సాయి కిరణ్, ప్రణీత్, జయకర్, నవీన్, నిఖిల్, హేమంత్, తేజ, ప్రసాద్, వంశీ, నరేష్, జస్వంత్, మణికంఠ, రూపేష్, వినీత్, శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయనగర్ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం భవనాన్ని అభివృద్ధి చేస్తాం

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని కాలనీ వాసుల కోరిక మేరకు సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ భవనానికి లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, భవనాన్ని మరమ్మతులు చేయించాలని కోరగా త్వరలోనే సమస్యలు పరిష్కారం చేసే దిశగా తగు చరయలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు బసవయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాంబశివరావు, మాజీ అద్యక్షులు కూర్మారావు, సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీ రామచంద్ర, డా. శివప్రసాద్, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రటరీ ధనుంజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, కృష్ణ, చంద్రశేఖర్, కాలనీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, శ్రీధర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.
..

# ప్రముఖ కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావుకు తెలుగు తేజం పురస్కారం

మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ , కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ నారాయణరావు ను తెలుగు తేజం అవార్డు వరించింది. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని నరసారావు పేట లోని భువనచంద్ర టౌన్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావుకు తెలుగు తేజం పురస్కారాన్ని అందించారు.. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు సాహిత్యం,కళల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులకు,కవులకు, సాహితీ వేత్తలకు ఈ అవార్డులను అందించారు. శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నరసరావుపేట పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పింగళి వెంకయ్య మనవడు జీవీఎస్ నరసింహులు,,శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు ముని మనుమడు కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఎస్ వీ ఫౌండేషన్,తెలుగు వెలుగు సాహిత్య



వేదిక ద్వారా పలు సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీ శ్రీ కళా వేదిక వారు తెలుగు తేజం పురస్కారం అందించడం సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ చమత్కార కవి కేఎల్ కామేశ్వరరావు,కవులు మండికారి బాలాజీ, భోగెల ఉమాకవి, డబ్బీరు గోవిందరావు,బాలచందర్ సాదే,గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో పాత పెన్షన్ సాధనకోసం ఉద్యోగుల ధర్నా




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః తెలంగాణ టిఈజెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరి జనరల్ ఏలూరు శ్రీనివాసరావుల పిలుపు మేరకు సోమవారం కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో పాత పెన్షన్ సాధన పోరాట సభకు మద్ధతుగా టిఎన్‌జివోస్ యూనియన్ యూనిట అధ్యక్షులుతూముకుంట రాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి భాస్కర్,సహా అధ్యక్షులు శ్రీహరి, డా. రత్నకుమారి,సూపరింటెండెంట్ సునీల్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డితోపాటు సి.పి.ఎస్.ఉద్యోగులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యూమెంట్లు సృష్టించి 700 గజాల స్థలం కబ్జా....చర్యలు తీసుకోవాలని

# ప్రజావాణిలో కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డీసీకి పిర్యాదు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : కార్వాన్ లో ఇంటి నెంబర్, కోర్టును తప్పుదారి పట్టించి చందా నగర్ లో కబ్జా వెంటనే చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డీసీ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గంగారం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సంబంధిం చిన 700 గజాల కాంపౌండ్ వాల్ నిర్మించి ఉన్న స్థలాన్ని దొంగ ఇంటి నెంబర్, డాక్యుమెంట్స్ సృష్టించి, హైకోర్టు జడ్జిమెంట్ ను 'డార్క్' లో ఉంచి బోర్డు పెట్టి అమ్మకానికి పెట్టారని జరిగిన తప్పు పై క్రిమినల్ దర్యాప్తుకు ఆదేశించాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు డీసీ, చందానగర్ కు ఫిర్యాదు చేశారు. కార్వాన్ దొంగ ఇంటి నెంబర్ తీసుకొని, దొంగ కాగితాలు సృష్టించడం తో పాటు కోర్టును తప్పుదారి పట్టించడం, దొంగ ఇంటి నెంబర్ చందానగర్ ది కార్వాన్ లో తీసుకొని కబ్జా బోర్డు పెట్టి అమ్మకానికి మార్కెట్ లో పెట్టడంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డీసీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తో కలిసి జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాండు, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదివారం రాత్రి వెస్ట్ జోన్‌లోని బోరబండ,బంజారహిల్స్‌లోన పలు ప్రాంతాల్లోగల ముఖ్యమైన వినాయక మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మండపాల నిర్వాహకులతో ప్రత్యేకంగా వివరాలను సేకరించి,వారికి నిమజ్జనం గురించి వారికి తగిన సలహాలు,సూచనలు చేశారు. మండపాల నిర్వాహకులు నింత్యం మండపంవద్ద అప్రమత్తంగా ఉండాలని,ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా భక్తులు,ప్రజలు అందరుకల్సి తమ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. ఆపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి. బి.కె. రాహుల్ హెడ్గే,టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డి.సి.పి. ఇక్బాల్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క న్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో

# ఆకట్టుకున్న శ్రీ పార్వతి కళ్యాణం హరికథ సప్తాహం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వనస్థలిపురం భక్త సమాజం – శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాయం వారు సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన 161వ భాగవతార్ ఆదిభట్ల నారాయణదాసు జయంతి సందర్భంగా శివ శ్రీ గద్వాల కాశీ విశ్వనాద్ హరికథా భాగవతార్ చే శ్రీ పార్వతి కళ్యాణం హరికథ నిర్వహించారు. ముందుగా కన్యకాపరమేశ్వరి దేవస్థానం కార్యవర్గ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు, హరికథ భాగవతారులు కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి తదుపరి ఆదిభట్ల నారాయణ దాసు చరిత్రను వారి ఘనతను త లుచుకొని, పార్వతి కళ్యాణం హరికథ ప్రారంభించారు. వాయిద్యాలు, తబల అజయ్‌కుమార్, వాయ్‌లెన్ తేజ సమకూర్చగా పార్వతి కళ్యాణం హరికథ జన రంజకంగా జరిగింది. సుమారు రెండు గంటల పాటు కథతో భక్తులను మెప్పించారు భాగవతార్ కాశీ విశ్వనాథ్. కార్యక్రమంలో భాగంగా హరిదాసు కు సమర్పించిన లాంబూలానికి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించిన దాతలు చల్లా రామక్రిష్ణ, నాగ గోపాల్‌రావు, కొప్పోలు జగన్నాదరావులకు వనస్థలిపురం భక్త సమాజం తరుపున అధ్యక్షుడు సిహెచ్.వి.ఆర్‌కె మూర్తి ధన్యవాదాలు తెలియ



జేశారు. ఈ కార్యక్రమానికి వాఖ్యతగా వి. సూర్యప్రకాష్ వ్యవహరించగా కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వర దేవాలయం తరపున వేముల జయరాములు, లక్ష్మినారాయణ, గుంత వెంకటేశ్వర్‌రావు, కెఎస్‌ఆర్ ఆంజనేయులు, మహంకాళి రామక్రిష్ణ, కంభంపాటి శేషాచలపతి, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు, తాతయ్య, రామలింగేశ్వర్‌రావు, ఎం.పి.ఎన్ వర్దని, చిట్టి బాల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కోఠిలోని డి.ఎం.ఈ. చౌరస్తావద్ద నిర్వహించిన ఆశాల ఛలో హైదరాబాద్ నిరసన కార్యక్రమంకు భారీగా తరలివచ్చిన ఆశాలు

భారీగా పోలీసు బలగాల మోహరింపు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సిఐటియు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కోఠి డి.ఎం.ఈ. చౌరస్తావద్ద వేలాది మంది ఆశా వర్కర్లు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తంచేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఆశా వర్కర్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి తరలివచ్చి,తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం డి.ఎం.ఈ. కార్యాలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, అందుకు పోలీసులు పూర్తిగా అడ్డుకున్నారు. దీంతో గత్యంతరంలేక ఆశా వర్కర్లు అంతా డి.ఎం.ఈ. చౌరస్తా రోడ్డుమీదే బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం యూనియన్ రాష్ట్ర నాయకత్వంనుంచి 20 మందిని,రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మిఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిగాయి. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు పెట్టిన 20 డిమాండ్లపై సుమారు గంటసేపువరకు చర్చించడం జరిగిందన,ఇ,ప్రధాన సమస్యల ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనంను రూ.18వేలు ఇవ్వాలనే విషయాన్ని ,రూ.50లక్షల ఇన్సూరెన్స్,రూ.50వేలు మట్టి ఖర్చులు,ప్రమోషన్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి సమస్య పరిష్కారంకోసం కృషి చేస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు యూనియన్ నేతలు తెలిపారు. ఈ చర్చల్లో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి,సిఐటియు నేతలు భూపాల్, గంగామణితోపాటు జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు,సిఐటి యు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ వారి గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో భాగంగా వినాయకుని మండపంలో ఆదివారం తేలుకుంట్ల కల్పన రాజశేఖర్ దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ కవిత, శ్రీనివాస్, అండాలు, కృష్ణమూర్తి, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌలె అభిషేక్, జనరల్ సెక్రటరీ కిరణ్‌చారి, ట్రెజరర్ కౌలె అమరేష్, ఉపాధ్యక్షుడు గ్యార్ల అనిల్‌రాజ్, జాయింట్ సెక్రటరీ కడారి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసని సంతోష్‌రెడ్డి, జి. సాయి రాహుల్, దొంతం శ్రీనాద్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు బైకాని జగన్, వంశిత్, ఫణీందనీలం కారుణ్యబ్, అభిషేక్, అన్విష్వి, పవన్‌రావు, జనార్దన్, గణేష్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని గణనాథులను దర్శించుకున్న ఐనాల వినయ్ పటేల్

వినయ్ పటేల్‌ను శాలువాలతో సత్కరించిన నిర్వాహకులు

స్వామి వారి శోభా యాత్రను ప్రశాంతంగా, భక్తి శ్రద్దలతో జరుపుకుందాం : వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధులను నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్ దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సదర్భంగా నిర్వాహకులు వినయ్ పటేల్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నవరాత్రులు నిష్టతో విశేష పూజలు చేసిన గణనాధుడి నమజ్జనం కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో శాంతి యుతంగా జరుపుకుందామని, పోలీసుల, సూచనలు, సలహాలు పాటిస్తు ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా స్వామి వారి శోభయాత్రను నిర్వహి ంచుకుందామని ఈ సందర్భంగా వినయ్ పటేల్ నిర్వాహకులకు తెలిపారు.

# ఆకట్టుకున్న యోగిత కూచిపూడి ప్రదర్శన







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : ప్రముఖ కూచిపూడి నృత్య గురువు డాక్టర్ శ్రుతకీర్తి జొన్నలగడ్డ శిష్యురాలు యోగిత కూచిపూడి ప్రదర్శన యోగిత నాట్య కైకార్యం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి ఆర్కే రోజా, తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ విజయ్ బాబు, ప్రముఖ రచయిత జెకె భారవి, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యురాలు మాధవి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగిత గత 15 సంవత్సరాలుగా కూచిపూడి డాన్స్ స్కూల్ ను స్థాపించి అనేకమంది కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గణేష్ నవరాత్రులలో అనేక ప్రదర్శనలు ప్రదర్శించారని వివరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో కూచిపూడి పట్టా పొందారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. సభకు ముందు యోగిత ప్రదర్శించిన నాట్యంజలి , గణేష్ పంచరత్నం, కృష్ణ కథామిత్రం , సైవం తదితర అంశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం యోగితకు జేవీ రాజేశ్వరి అవార్డును అందజేశారు.

## శ్రీ సిద్ధి వినాయక మండపంలో నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం



మియాపూర్,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లోని గణేష్ మండపాలలో విఘ్నేశ్వరునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు ఓల్డ్ హఫీజ్ పెట్ లోని శ్రీ సిద్ధి వినాయక మండపంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల రామకృష్ణ గౌడ్ గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

### వివిధ వినాయక మండపాలను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ కాలనీలోని వివిధ వినాయక మండపాలను ఎంపీ ఈటల రాజేందర్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి భాగ్యనగర్ ఉత్సవ కమిటీ కుత్బుల్లాపూర్ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డిలతో కలిసి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ శేఖర్ యాదవ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిజాంపేట్ కన్వీనర్ రచ్చ చక్రధర్, జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, శివాజీ, సాయినాధ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కమిటీ సభ్యులు స్థానిక బీజేపీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః రహీంపురాలోని శివలాల్‌నగర్‌లో ప్రతిష్టించిన వినాయక మండపాన్ని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి,వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు,స్థానిక చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నారాయణగూడ ప్రాంతంలో ప్రతిష్టించిన వినాయకుడిని ఎం. శ్రీనివాసరావు,చేతన్,ఆనంద్,కిరణ్‌లుకల్సి వినాయకుడిని ట్యాంక్‌బాండ్‌లో నిమజ్జనం చేశారు.